నవతెలంగాణ

1



మెదక్, సంగారెడ్డి, సిద్దిపేట

బుధవారం 5 జులై 2023

అధ్యక్షుని తీరుపై అసంతృప్తిలో బీఆర్ఎస్ క్యాడర్

- కమర్షియల్‌గా మారిండంటూ బహిరంగ చర్చలు
- పార్టీకి చెడ్డ పేరు తెస్తున్నారని మండిపాటు
- రాజకీయాన్ని అడ్డం పెట్టుకుని రైస్‌మిల్ దందా చేస్తున్నారని రైతుల తిరుగుబాటు



నవతెలంగాణ-కొల్చారం

బీఆర్ఎస్ మండల అధ్యక్షుడి తీరుపై పార్టీ నాయకులు, కార్యకర్తలు అసంతృప్తిలో ఉన్నట్లు బహిరంగంగానే చర్చలు వినిపిస్తున్నాయి. ఆత్మవిశ్వాసంతో పనిచేస్తున్న ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి చెడ్డపేరు తీసుకువచ్చే విధంగా వ్యవహరించడం వెనుక మతలబు ఏంటని పలువురు చర్చించుకుంటున్నారు. పార్టీ కార్యక్రమాలకు సంబంధించిన సమాచారం కార్యకర్తలకు అందకపోవడం, క్యాడర్‌లో సమన్వయం పాటించకపోవడం, వారిపై పెత్తనం చెలాయించడంపై మండల క్యాడర్ అతనిపై కోపంతో ఉన్నట్లు తెలుస్తోంది. ఇటీవల వైమాందాపూర్ గ్రామంలో దశాబ్ది ఉత్సవాల్లో భాగంగా పాల్గొనేందుకు వచ్చిన ఎమ్మెల్యే మదన్‌రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రతిమాసింగ్‌ల ముందే.. అక్కడే ఉన్న బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రజలనుద్దేశించి సభలో మాట్లాడేందుకు ప్రయత్నించగా ఒక్కసారిగా గ్రామస్తులు ఆగ్రహానికి గురై దాడికి యత్నించారు. వెంటనే ఎమ్మెల్యే మదన్‌రెడ్డి జోక్యం చేసుకోగా వైమాందాపూర్ గ్రామస్తులు శాంతించారు. కష్టపడి పండించిన తమ వడ్లను అతని రైస్ మిల్లులో దిగుమతి చేసుకోకపోవడం, ఇష్టారాజ్యంగా క్వింటాల్‌కు 10 కిలోలు తరుగు తీయడం... లేదంటే లారీలను వాపసు పంపడం బాధాకరమని గ్రామస్తులు ఎమ్మెల్యే మదన్‌రెడ్డికి చెప్పుకున్న సందర్భాలున్నాయి. వ్యక్తిగత దందాలతో రాజకీయం చేయడం ప్రజల్లో చాలా వరకు వ్యతిరేకత పెరిగిందని చెప్పుకోవచ్చు. అటు క్యాడర్ లో ఇటు ప్రజల్లో తీవ్ర అసంతృప్తి నెలకొందని పలువురు చర్చించుకుంటున్నారు. రాజకీయాన్ని అడ్డం పెట్టుకుని అక్రమ దందాలను కొనసాగిస్తున్నాడని ప్రజలు ఆరోపిస్తున్నారు. దీంతో పార్టీకి చెడ్డపేరు రాక తప్పడం లేదని అంటున్నారు. అతనిపై అధినాయకత్వం ఏం ఆలోచనలు చేస్తుందో వేచి చూడాలి మరి.

సీఐటీయూతోనే కార్మిక సమస్యలు పరిష్కారం

- సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు



నవతెలంగాణ-పటాన్‌చెరు

సీఐటీయూతోనే కార్మికుల సమస్యలు పరిష్కారం అవుతున్నాయని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షులు చుక్క రాములు అన్నారు. మంగళవారం మండలంలోని పాశంమైలారం పారిశ్రామిక వాడలో గల కిర్బి కార్మికుల గేట్ మీటింగ్‌లో చుక్క రాములు మాట్లాడుతూ కార్మికులకు అండగా ఉండేది సీఐటీయూ జెండా అని అన్నారు. కార్మికుల కోసం త్యాగాలు చేస్తున్నది, నిరంతరం కార్మికులకు అందుబాటులో ఉంటున్నది, నిరంతరం సేవ చేస్తున్నది సీఐటీయూ నాయకత్వం అన్నారు. నేడు కిర్బి పరిశ్రమలో జరిగే కార్మిక సంఘం ఎన్నికల్లో సీఐటీయూ గెలవడం ఖాయమన్నారు, భారీ మెజార్టీతో సీఐటీయూ ముచ్చటగా మూడోసారి గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. చుక్క గుర్తు మీద ఓటు వేయాలని, భారీ మెజార్టీతో గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ఈ పరిశ్రమలో సీఐటీయూ నాయకత్వం రెండు మంచి వేతన ఒప్పందాలు చేసిందన్నారు. కాంటాక్ట్ కార్మికులను పర్మినెంట్ చేసిన చరిత్ర మాదే అన్నారు. సర్వీస్ వెహిటేజ్, రిటైర్మెంట్ బెనిఫిట్స్, వేతనాలు తదితర మంచి సౌకర్యాలను సాధించామన్నారు. సీనియర్ కార్మికులకు సర్వీస్ వేటేజ్ ఇప్పించామన్నారు. వీడిఏ కూడా పెంచడం జరిగిందన్నారు. అనేక సౌకర్యాలు సాధించిన సీఐటీయూను గెలిపించాలని కోరారు. సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు బి మల్లేష్, యూనియన్ జనరల్ సెక్రెటరీ వీఎస్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య, సాండ్విక్ నాయకులు పాండురంగారెడ్డి, నరసింహారెడ్డి, సిబియల్ నాయకులు బాగారెడ్డి, మహేంద్ర అండ్ మహేంద్ర నాయకులు రాజిరెడ్డి, తోషిబా నాయకులు అనంతరావు, పెన్నార్ నాయకులూ త్రిమూర్తులు, పిపిఎల్ నాయకులు మధుసూదన్ రెడ్డి మాట్లాడుతూ కార్మికులందరూ సీఐటీయూ గెలిపించాలని, కార్మిక హక్కులపై అవగాహన ఉన్న వ్యక్తులు సీఐటీయూ నాయకులన్నారు. ఎదుటి నాయకులకు కార్మిక చట్టాల గురించి ఏమాత్రం తెలియదని, పాతతరం నాయకులని, వారిని ఇప్పుడు గెలిపిస్తే వారికి ఏమీ తెలవదన్నారు. కార్మికుల సమస్యలపైన వీరు ఏనాడా పోరాడలేదని, ప్రశ్నించలేదని తెలిపారు. కార్మికుల గురించి తెలియని వాళ్ళు, ఏమీ ఉద్ధరిస్తారని ప్రశ్నించారు, అందుకే సీఐటీయూను భారీ మెజార్టీతో గెలిపించాలని పిలుపునిచ్చారు. ఈ గేట్ మీటింగ్‌లో సీఐటీయూ రాష్ట్ర ఉపాధ్యక్షుడు మల్లికార్జున్, జిల్లా అధ్యక్షులు బి మల్లేష్, యూనియన్ జనరల్ సెక్రెటరీ వీఎస్ రాజు, జిల్లా ఉపాధ్యక్షులు కే రాజయ్య, సాండ్విక్ నాయకులు పాండురంగారెడ్డి, సిబియల్ నాయకులు బాగారెడ్డి, మహేంద్ర అండ్ మహేంద్ర నాయకులు రాజిరెడ్డి, తోషిబా నాయకులు అనంతరావు, పెన్నార్ నాయకులూ త్రిమూర్తులు, పిపిఎల్ నాయకులు మధుసూదన్ రెడ్డి, నరసింహ రెడ్డి తదితరులు ప్రసంగించారు.

సీఐటీయూ బీఎంఎస్ నాయకుల చేరిక

బీఎంఎస్ సీనియర్ నాయకులు రాజేష్ తదితరులు సీఐటీయూలో చేరారు. చుక్క రాములు కండువా కప్పి వారిని సీఐటీయూలోకి ఆహ్వానించారు. కార్యక్రమంలో వివిధ పరిశ్రమల నాయకులు భాస్కర్ రెడ్డి, శేఖర్, శ్రీనివాస్, రామకృష్ణ, శేషగిరిరావు, శ్రీనివాస్ రెడ్డి , శ్రీనివాస్, శేషగిరి, మురళి, కీ ర్బి నాయకులు లక్ష్మణ్, మల్లేశం, తలారి శ్రీనివాస్, నాగప్రసాద్, సుధాకర్, లక్మన్, మహేశ్వర్ రెడ్డి, శంకర్, శ్యాంసుందర్, విఠల్, రాములు పాల్గొన్నారు.

ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తిస్తే చర్యలు

సీపీ ఎస్.శ్వేత



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్

ప్రజల మనోభావాలు దెబ్బ తినేలా ప్రవర్తించిన ప్రతి ఒక్కరూ శిక్షకు అర్హులని సిద్దిపేట పోలీస్ కమిషనర్ ఎన్.శ్వేత అన్నారు. సోమవారం రాత్రి పిడిచేడ్ రోడ్‌లో శివాజీ విగ్రహం వద్ద జరిగిన సంఘటన... ప్రజల మనోభావాలు దెబ్బతీసేలా ప్రవర్తించిన వ్యక్తిపై పోలీసులు కేసు నమోదు చేశారు. మంగళవారం గజ్వేల్ పోలీస్ స్టేషన్‌లో మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీ మాట్లాడుతూ ఇరువర్గాల ఘర్షణకు కారణమైన వ్యక్తిని అదుపులోకి తీసుకున్నామన్నారు. ఈ క్రమంలో ఇరువర్గాల వారిని సముదాయించి పంపించే క్రమంలో ఒక వర్గం వారు ఇంకో వర్గంపై దాడి చేశారన్నారు. ఈ సంఘటనపై హత్యా యత్నం కేసు నమోదు చేయడం జరిగిందన్నారు. ఆనంతరం ఇరు వర్గాల వారిని సముదాయించి నచ్చజెప్పి పంపించమన్నారు. వర్గ వైశ్యామ్యాలను రెచ్చగొట్టే విధంగా చేసిన వ్యక్తులపై కేసులు నమోదు చేసి వారిని గుర్తించి చట్ట ప్రకారం చర్యలు తీసుకోవడం జరిగిందన్నారు. శివాజీ విగ్రహం వద్ద మూత్ర విసర్జన చేసి వ్యక్తి మరో ఇద్దరితో కలిసి సందీప్‌పై హత్యాయత్నం చేశారని, ఈ ముగ్గురినీ 12 గంటల లోపు అరెస్టు చేసి జ్యుడిషియల్ రిమాండ్‌కు పంపామన్నారు. ఈ సంఘటనలపై ఐదు కేసులు నమోదు చేయడం జరిగిందని పేర్కొన్నారు. మిగతా నిందితులను గుర్తించి త్వరలో అరెస్టు చేస్తామన్నారు. ప్రజాశాంతికి భంగం కలిగించి.. మనోభావాలు దెబ్బతీసే విధంగా మాట్లాడినా, ప్రవర్తించిన వారిపై కేసులు నమోదు చేసి కఠిన చర్యలు తీసుకుంటామన్నారు. గజ్వేల్ పట్టణ, పరిసర ప్రాంతాల ప్రజలు సోషల్ మీడియాలో వచ్చే షికార్లు, పుకార్లు నమ్మవద్దని, సంయమనం పాటించి శాంతి భద్రతలకు సహకరించాలని కోరారు. సమావేశంలో ఏసీపీ మడత రమేష్,సీఐ భూమా వీర ప్రసాద్,ఎస్ఐ నరేష్,పోలీస్ సిబ్బంది తదితరులు ఉన్నారు. రెండు వర్గాల మధ్యల జరిగిన ఘర్షణ చిలికి చిలికి గాలి వానలాగా మారకముందే సిద్దిపేట సీపీ ఎస్.శ్వేత ఆదేశాలతో గజ్వేల్ ఏసిపి రమేష్ ఆధ్వర్యంలో భారీ బందోబస్తు, పోలీస్ చెక్ పోస్ట్ ఏర్పాటు చేశారు. సోమవారం రాత్రి నుండి మంగళవారం సాయంత్రం వరకు గజ్వేల్ వచ్చిపోయే వారి ఆధార్ కార్డులు, ఏం పని మీద వస్తున్నారని పోలీసులు ఆరా తీసి పంపించారు. శాంతి భద్రతలకు భంగం కలగకుండా ఎప్పటికప్పుడు పోలీస్ జీపులు రోడ్ వెంబడి పర్యవేక్షిస్తూనే ఉన్నాయి. రెండు వర్గాలకు నచ్చజెప్పడం సవాలుగా మారింది. ఒక వర్గం కంటే మరొక వర్గం ఎక్కువ ఘర్షణకు పాల్పడే పరిస్థితి ఉండడంతో పారా మిలటరీ, పోలీసు బలగాలతో ఎక్కడికక్కడ శాంతింపజేశారు. గజ్వేల్ పట్టణం ఏ గల్లీలో ఏం జరుగుతుందో అని పూర్తిగా పోలీస్ పర్యవేక్షణలో కొనసాగుతుంది.

పాఠశాల ప్రహరీ కూలడంతో విద్యార్థికి గాయాలు



నవతెలంగాణ-ఝరాసంగం

కేంద్రీయ విద్యాలయ పాఠశాలలోని ప్రహరీ గోడ కూలి 9వ తరగతి చదువుతున్న విద్యార్థికి కాలు విరిగింది. ఈ ఘటన ఝరాసంగం మండల కేంద్రంలో సోమవారం జరిగింది. విద్యార్థి కుటుంబీకులు తెలిపిన వివరాల ప్రకారం.. పాఠశాల ఆవరణలో మూత్రశాలకు అడ్డంగా నిర్మించిన గోడకు ఎలాంటి సపోర్టు లేకపోవడంతో వర్షాలకు బాగా తడిసి ఒక్కసారిగా పక్కకు కూలింది. పక్కనే ఉన్న విద్యార్థులు అక్కనుండి వెళ్లిపోగా.. 9వ తరగతి చదువుతున్న పెద్దదొడ్డి జస్వంత్ విద్యా ర్థి కాలుపై పడింది. ఈ ప్రమాదంలో విద్యార్థి కాలు విరిగిపోయి నట్టు కుటుంబ సభ్యులు తెలిపారు. చుట్టుపక్కల ఒకటో, రెండో తరగతి చదువుతున్న చిన్నపిల్లలు లేకపోవడంతో ప్రమా దం తప్పిందని, లేదంటే ప్రాణాలు సైతం పోయేవని తోటి విద్యార్థులు తెలిపారు. పాఠశాలకు మౌలిక వసతుల నిర్మాణా నికి నిధులు వస్తున్నప్పటికీ వాటిని సరైన క్రమంలో వినియోగించకపోవడంతోనే విద్యార్థులు ఇలాంటి దుర్ఘటనలకు బలవుతున్నట్లు విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు. విద్యార్థి చికిత్సకు అయ్యే ఖర్చు మొత్తాన్ని యజమాన్యం భరించాలని కుటుంబ సభ్యులు కోరారు. ఇలాంటి దుర్ఘటనలు జరగకుండా జిల్లా అధికారులు ప్రభుత్వ, ప్రైవేటు పాఠశాలలను తనిఖీలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. ప్రస్తుతం సంగారెడ్డి జిల్లాలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో గాయపడిన విద్యార్థి చికిత్స పొందుతున్నాడు.

జిన్నారం వెంకటేశంగౌడ్‌కు సీఎం శుభాశీస్సులు



నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారానికి చెందిన బీఆర్ఎస్ రాష్ట్ర నేత, తెలంగాణ రాష్ట్ర ఉద్యమ యువకిశోరం జిన్నారం వెంకటేశంగౌడ్ తన జన్మదినోత్సవాన్ని పురస్కరించుకొని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ రథసారథి కల్వకుంట్ల చంద్రశేఖరరావు శుభాశీస్సులను అందుకున్నారు. మంగళవారం సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు బృందంతో కలిశారు. వెంకటేశం గౌడ్ సీఎం కేసీఆర్‌కు పాదాభివందనం చేస్తూ ఆశీర్వాదం తీసుకున్నారు. జన్మదిన శుభాకాంక్షలు అందజేసిన సీఎం కేసీఆర్.. వెంకటేశం గౌడ్‌ను ఆత్మీయంగా పలకరిస్తూ యోగక్షేమాలు తెలుసుకున్నారు. ఈ సందర్భంగా వెంకటేశంగౌడ్ మాట్లాడుతూ తన పుట్టినరోజు సందర్భంగా సీఎం కేసీఆర్‌ను కలవడం, పాదాభివందనం చేసి ఆశీర్వాదం తీసుకోవడం ఆనందంగా ఉందన్నారు. రాష్ట్ర పురపాలక శాఖ మంత్రి కేటీఆర్‌ను కూడా ఎమ్మెల్సీ శంబిపూర్ రాజు బృందంతో కలిసి వెంకటేశంగౌడ్ శుభాశీస్సులు అందుకున్నారు.

పేదల సంక్షేమానికి ప్రభుత్వ కృషి





- ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి

నవతెలంగాణ-మెదక్

పేదల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మెదక్ ఎమ్మెల్యే పద్మాదేవేందర్ పేర్కొన్నారు. మంగళవారం మెదక్ నియోజకవర్గంలోని వివిధ మండలాలకు చెందిన 80 మంది లబ్దిదారులకు సీఎం రిలీఫ్ ఫండ్ ద్వారా మంజూరైన రూ.46,40,000 విలువ చేసే చెక్కులను ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ పేదల సంక్షేమం కోసం ప్రభుత్వం ఎంతో కృషి చేస్తున్నదన్నారు. వేలాది మంది మధ్య తరగతి ప్రజలకు సీఎం సహాయనిధి ద్వారా ఆర్థిక చేయూతను ఇస్తున్నట్లు తెలిపారు. సీఎం రిలీఫ్ ఫండ్‌ను పార్టీలకు అతీతంగా అన్ని వర్గాల వారికి అందజేస్తున్నామన్నారు. పేదరికంతో బాధపడుతూ అనారోగ్యాలకు గురవుతున్న వారికి ముఖ్యమంత్రి సహాయ నిధి పూర్తి విశ్వాసం కల్పిస్తుందని, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా సీఎం కేసీఆర్ అహర్నిషలు కృషి చేస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలో ఎందరో అభాగ్యులకు ముఖ్యమంత్రి సహాయ నిధి ఆసరాగా నిలిచి బతుకుపై భరోసానిచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లికార్జున్ గౌడ్, బీఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు గంగాధర్, మున్సిపల్ కౌన్సిలర్లు జయరాజ్, ఆర్ కె శ్రీనివాస్, నార్సింగి మండలం వైస్ ఎంపీపీ సుజాతశంకర్, చెల్మెడ, నిజాంపేట్ ఎంపిటిసిలు బాల్ రెడ్డి, లహరికిష్టారెడ్డి, నాయకులు లింగారెడ్డి, రాగి అశోక్, ప్రభురెడ్డి, సాంబశివరావు, మ్యాకల సాయిలు, శివరామకృష్ణ, శ్రీనివాస్, బిఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పడాల సతీష్, బిఆర్ఎస్వి నవీన్, కసాపురం కిరణ్, ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

ఆఖరి దశలో అభివృద్ధి పనులు

మెదక్ జిల్లా కేంద్రంలోని అభివృద్ధి పనులు ఆఖరి దశలో ఉన్నాయని ఎమ్మెల్యే పద్మాదేవేందర్ రెడ్డి పేర్కొన్నారు. మంగళవారం మెదక్ పట్టణంలోని వెజ్ నాన్ వెజ్ మార్కెట్, వైకుంఠధామం, షాపింగ్ కాంప్లెక్స్, రైతు బజార్, ప్రెస్ క్లబ్ భవన నిర్మాణపు పనులను పరిశీలించారు. ఈ సందర్భంగా నత్తనడకన నడుస్తున్న షాపింగ్ కాంప్లెక్స్, వైకుంఠధామం భవన నిర్మాణాల పై సంబంధిత కాంట్రాక్టర్లు, అధికారుల పని తీరుపై అసంతృప్తి వ్యక్తం చేశారు. అనంతం ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రజల సౌకర్యార్థం నెలకొల్పుతున్న అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేసి అందుబాటులోకి తీసుకురావాలని తెలిపారు. వైకుంఠధామం, షాపింగ్ కాంప్లెక్స్, వెజ్ నాన్ వెజ్ మార్కెట్, ప్రెస్ క్లబ్ పనులను తొందరగా పూర్తి చేసి రెండు నెలల్లో వినియోగంలోకి తీసుకురావాలని తెలిపారు. అలాగే రైతు బజార్ నిర్మాణపు పనులు, కలెక్టరేట్ నిర్మాణపు పనులు ఆఖరి దశలో ఉన్నాయని, మరో నెల రోజుల్లో అందుబాటులోకి రానున్నట్లు తెలిపారు. నూతన కలెక్టరేట్ ప్రారంభోత్సవానికి సీఎం కేసీఆర్ విచ్చేసే అవకాశాలు ఉన్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బట్టి జగపతి, మున్సిపల్ వైస్ చైర్మన్ మల్లిఖార్జున్ గౌడ్, కౌన్సిలర్ జయరాజు, ఆర్కే శ్రీను, రాగి అశోక్, లింగారెడ్డి, శివరామకృష్ణ, కొండ శ్రీను, గూడూరి అరవింద్, అధికారులు, కాంట్రాక్టర్లు తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ భూములను ఆక్రమించినవారిపై కేసులు పెట్టాలి

- ప్రభుత్వ, అసైన్మెంట్ భూముల్లో జరుగుతున్న నిర్మాణాలను కూల్చివేయాలి
- సీపీఐ(ఎం) పటాన్చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నరసింహారెడ్డి



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్‌లోని సర్వేనెంబర్ 968 ,969, 971లో జరుగుతున్న అక్రమ నిర్మాణాలను నిలిపివేయాలని, నిర్మాణదారులపై కేసులు పెట్టాలని, తప్పుడు సర్వే చేసిన సర్వే అధికారులపై కూడా చర్యలు తీసుకోవాలని సీపీఐ(ఎం) పటాన్చెరు ఏరియా కమిటీ కార్యదర్శి నరసింహారెడ్డి డిమాండ్ చేశారు. ఆయా సర్వే నెంబర్లలో జరుగుతున్న అక్రమాలను, నిర్మాణాలను పార్టీ మండల నాయకులతో కలిసి మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా నరసింహారెడ్డి మాట్లాడుతూ.. అమీన్పూర్ మున్సిపాల్టీలో పెద్ద ఎత్తున ప్రభుత్వ అసైన్మెంట్ భూములు, చెరువులు, కుంటలు, కాలువలు, దేవాలయ భూములు కబ్జాకు గురవుతున్నాయన్నారు. ప్రభుత్వ భూములను ప్రయివేటు భూములుగా చిత్రీకరిస్తూ సర్వే అధికారులు సైతం తప్పుడు సర్వేలతో అక్రమదారులకు, రియల్ ఎస్టేట్ వ్యాపారులకు, రాజకీయ నాయకులకు తోడ్పడుతున్నారని విమర్శించారు. గండికుంట, ఖరీదు ఖాతా, పోచమ్మ కుంట భూములను రియల్ ఎస్టేట్ వ్యాపారులు కబ్జాలు చేసి పెద్ద ఎత్తున నిర్మాణాలు చేపడుతున్నారన్నారు. ప్రభుత్వ భూములను తవ్వి, బౌండరీలు వేసి, రోడ్లు వేసిన తర్వాత వాటిని కూల్చివేస్తున్న అధికారులు వాటిని వేసిన వారిపై ఎందుకు కేసులు పెట్టడం లేదని ప్రశ్నించారు. ప్రస్తుతం జరుగుతున్న అపార్ట్మెంట్ ఏ లేఔట్‌లో ఉన్నదో చెప్పాలని ఇటు వైపు మారుతి నగర్, అటువైపు మల్లికార్జున హిల్స్ ఫేస్ 1, మరోవైపు ప్రభుత్వ భూములు ఉన్నాయన్నారు. వీటిపై పూర్తిస్థాయిలో దర్యాప్తు జరిపి ప్రభుత్వ భూములను కాపాడాలని డిమాండ్ చేశారు లేదంటే పార్టీ ఆధ్వర్యంలో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తామని అపార్ట్మెంట్ వద్దనే దీక్షలు చేస్తామని హెచ్చరించారు. కార్యక్రమంలో పార్టీ మండల నాయకులు జార్జ్ ,శ్రీనివాస్ రెడ్డి , జిలాని, ఏడుకొండలు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

శ్రమ దోపిడీకి గురవుతున్న మున్సిపల్ కార్మికులు

- వారికి పెరిగిన వేతనం అమలు చేయాలి
- సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం. యాదగిరి



నవతెలంగాణ-సంగారెడ్డి

మున్సిపల్ కార్మికులు శ్రమ దోపిడీకి గురవుతున్నారని.. వారికి పెరిగిన వేతనాలను వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేస్తూ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు మంగళవారం ధర్నా నిర్వహించారు. అనంతరం ఆర్వో కి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి ఎం.యాదగిరి మాట్లాడుతూ.. జిల్లా కేంద్రమైన సంగారెడ్డి గ్రేడ్ వన్ మున్సిపాల్టీలో కాంట్రాక్ట్ కార్మికులుగా పనిచేస్తున్న వాటర్ సప్లయి, బిల్ కలెక్టర్లు ఎలక్ట్రికల్ ఆఫీసులో పనిచేస్తున్న సిబ్బందికి రాష్ట్ర ప్రభుత్వం పెంచిన రూ.1000 అమలు చేయకుండా మున్సిపల్ అధికారులు నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్నారు. సంబంధిత అధికారులపై వెంటనే చర్యలు తీసుకోవాలన్నారు. సంగారెడ్డి గ్రేడ్ మున్సిపాల్టీలో ఇవ్వడానికి అనేక అవకాశాలన్నా.. మున్సిపల్ అధికారులు మాత్రం పెరిగిన వేతనం ఇవ్వకపోవడం ఏంటని ప్రశ్నించారు. మున్సిపల్ అధికారులు వెంటనే స్పందించి కార్మికులందరికీ పెరిగిన వేతనం ఇవ్వాలని డిమాండ్ చేశారు. వారికి ఈఎస్ఐ, పిఎఫ్ సౌకర్యం అమలు చేయాలన్నారు. ఐడి కార్డులు, అలాగే యూనిఫామ్స్, ఇతర పనిముట్లు అందరితో సమానంగా మున్సిపల్ కార్మికులను కూడా ఇవ్వాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున పోరాటం చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో వేణుగోపాల్, అంజి శ్రీనివాస్, నథిప్ మియా బాబు, శివ, రాజు, రాము రాములు, దుర్గయ్య, మహేష్ రెడ్డి అరే, శీను నాయక్ చంద్రయ్య మల్లేశం, రాజు తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులు అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలి





- సీఐఎస్ఎఫ్ కమాండెంట్ ఏపీ మనోజ్ కుమార్



నవతెలంగాణ-చేగుంట

విద్యార్థులు బాగా చదువుకోవాలని, భారత రాష్ట్రపతి అబ్దుల్ కలాంను ఆదర్శంగా తీసుకోవాలని సీఐఎస్ఎఫ్ కమాండెంట్ ఏపీ మనోజ్ కుమార్ అన్నారు. చేగుంట మండలం మక్క రాజుపేట ఉన్నత పాఠశాలలో మంగళవారం (ఎన్ఎఫ్‌సి) న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్ గవర్నమెంట్ ఇండియా ఫ్యాక్టరీ సొసైటీ ఆధ్వర్యంలో విద్యార్థులకు నోట్ బుక్కులు, బ్యాగ్స్ పంపిణీ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంబేద్కర్ చిత్రపటానికి పూలమాల వేశారు. అనంతరం విద్యార్థులు సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు కష్టపడి చదివినప్పుడే దేశం ముందుకు వెళుతుందని, భారత రాజ్యాంగంతోనే అన్ని వర్గాల వారికి మేలు జరుగుతుందని, విద్యను ఎవరు దోచుకోలేరని, విద్యార్థులు చక్కగా చదివి తల్లి తండ్రికి, గురువులకు మంచి పేరు తీసుకురావాలన్నారు. పాఠశాలకు ఉత్తీర్ణత శాతం పెంచాలని, విద్యార్థులకు సేవలు చేయడానికి ఎప్పుడూ ముందంజలోనే ఉంటుందన్నారు. అనంతరం ప్రజాప్రతినిధులను, ఉపాధ్యాయులు శాలువాతో సన్మానం చేశారు. ఎన్ఎఫ్‌సి జనరల్ మేనేజర్ రిటైర్డ్ సైంటిస్ట్ దయానంద్ మాట్లాడుతూ అంబేద్కర్ ఆశయాలను సాధించాలని, ఆయన అందించిన ఫలాలను మనం పొందుతున్నామన్నారు. ప్రతి ఒక్కరూ ఆయన అడుగుజాడల్లోనే నడవాలని, మహనీయుల గొప్పతనాల గురించి వర్ణించారు. ఎస్సీ ఆర్ పి ఎస్ స్టేట్ ప్రెసిడెంట్ సుదర్శన్ బాబు మాట్లాడుతూ బాబాసాహెబ్ అంబేద్కర్ కృషి వల్ల ప్రతి ఒక్కరికి చదువు, 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరికి వయోజన ఓటు హక్కు కల్పించారని, మనమందరం చక్కగా చదివి మంచి ప్రయోజకులుగా ఎదగాలని వారు సూచించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ కుమ్మరి శ్రీనివాస్, ఎంపీటీసీ బండి కవిత విశ్వేశ్వర్, వార్డు మెంబర్ల సంఘం రాష్ట్ర అధ్యక్షులు కర్నే రమేష్, ఉప సర్పంచ్, పాఠశాల చైర్మన్లు, జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర శేఖర్ రెడ్డి, ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు బసవేశ్వర్, ఉపాధ్యాయులు రాజశేఖర్, మనోహర్, విద్యార్థుల తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

గురుకులాలకు స్వంత భవనాలు నిర్మించాలి



దీబీఎఫ్ జాతీయ కార్యదర్శి పి.శంకర్

నవ తెలంగాణ- గజ్వేల్

ప్రభుత్వ గురుకుల విద్యాలయాలకు స్వంత భవనాలు నిర్మించి విద్యార్థుల పడుతున్న ఇబ్బందులను తొలగించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణులు డిమాండ్ చేశారు. మంగళవారం గజ్వేల్ మున్సిపల్ పరిధిలోని.ప్రజ్ఞాపూర్ రాజీవ్ రహదారిపై వున్న వర్గల్ సొషల్ వెల్ఫేర్ గురుకుల విద్యాలయాన్ని సందర్శించి విద్యార్థులు ను అడికి సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్,వేణులు మాట్లాడుతూ స్వంత భవనాలు లేక జిల్లాలో వర్గల్ ది ప్రజ్ఞాపూర్ లో జగదెవ్ పూర్ ది కొండపాక లో దుబ్బాక లో ప్రవెట్ భవనాలలో ఇరుకు గదులలో సమస్యల మధ్య విద్యార్థులు చదువుతున్నారన్నారు.తరగతి, నివాసం ఒకె గదిలో నిర్వహిస్తున్నారని,బెడ్ లు ,కుర్చిలు లేక పిల్లలు నెలపైనే చదువు,నివాసం కొనసాగుతుందన్నారు.పర్నిషర్ లేదన్నారు.విద్యా సంవత్సరం ప్రారంభ మై నెల రోజులవుతున్న పాఠ్యపుస్తకాలు, యూనిఫాము లు పంపిణి చెయకుండా ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు.గురుకులాలు పెంచమని,వసతులు కల్పించామనె ప్రభుత్వ పెద్దలు,అధికారులు ప్రవెట్ భవనాలలో కొనసాగుతున్న గురుకులాలను పరిశీలించాన్నారు.ప్రభుత్వం వెంటనె పక్క భవనాలు నిర్మించకపొతె ఉద్యమం చెపట్టక తప్పదని హెచ్చరించారు. పెరుగుతున్న ధరలకు అనుగుణంగా కాస్మోటిక్,డైట్ చార్జీలను పెంచాలని డిమాండ్ చేశారు. పట్టు దలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని శంకర్ విద్యార్థులకు పిలుపు నిచ్చారు.

చిట్టాపూర్‌లో ఉచిత మెగా వైద్య శిబిరం

నవతెలంగాణ దుబ్బాక రూరల్



అక్బర్‌పేట భూంపల్లి పరిధిలోని చిట్టాపూర్ గ్రామంలో సర్పంచ్ పోతనక రాజయ్య ఆధ్వర్యంలో మంగళవారం హైదరాబాద్ నారాయణ మల్లారెడ్డి వైద్య కళాశాల యాజమాన్యం సౌజన్యంతో ఉచితంగా మెగా వైద్య శిబిరం నిర్వహించారు. తొలుత గ్రామ సర్పంచ్ రాజయ్య వైద్య పరీక్షలు చేయించుకున్నారు. పంచాయతీ కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, వార్డు సభ్యులు యాదగిరి, లింగం, గ్రామ పెద్దలు, మెడికల్ కళాశాల యాజమన్యం, సిబ్బంది తదితులున్నారు.



గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టును పరిశీలించిన అదనపు కలెక్టర్



నవతెలంగాణ-ఐడీఏబొల్లారం

బొల్లారం మున్సిపాల్టీ పరిధిలోని గ్రేటర్ ఇన్‌ఫ్రా ప్రాజెక్టు సర్వే నెంబర్ 82, 83, 84లో ఉన్న ఎర్రకుంటను కబ్జా చేసి విల్లాలను నిర్మిస్తున్నారని కొంతమంది నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ ఆశ్రయిం చడంతో.. దీనిపై విచారణ జరిపి, నిజనిర్ధారణ రిపోర్టు ఇవ్వాలని నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ జిల్లా కలెక్టర్‌ను ఆదేశించారు. దీంతో విచారణ చేయటానికి జిల్లా అదనపు కలెక్టర్ వీరారెడ్డి గ్రేటర్ ఇన్ఫ్రా ప్రాజెక్టును మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ.. బాచుపల్లి నుంచి చెరువు నీళ్ళు ఎర్రకుంటలోకి అక్కడ నుంచి కుడి కుంట మీదుగా నీళ్ళు వెళ్లలేవని చెపుతున్నారని.. దీనిపై విచారణ జరిపి కలెక్టర్‌కి నివేదిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్డీవో శ్రీనివాస్ రెడ్డి, ఇరిగేషన్ అధికారులు ఈఈ మధుసూదన్ రెడ్డి, డిఈ రామస్వామి, ఏఈ దిలీప్ కుమార్,జిన్నారం తహశీల్దార్ ధశరధ్ సింగ్, సర్వేయర్ రామభద్ర తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు మాజీ డిప్యూటీ సీఎం పరామర్శ



నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని పల్వట్ల గ్రామానికి చెందిన శివయ్య కుటుంబ కలహాలతో ఈనెల 2న ఆత్మహత్య చేసుకున్నాడు. అలాగే వట్‌పల్లిలోని శృతినిలయ మెడికల్ శ్రీకృష్ణ ఆస్పత్రి వైద్యులు చౌదరీ ఒండు నెలల క్రితం మృతి చెందాడు. కాగా ఈ మృతుల కుటుంబాలను మాజీ డిప్యూటీ సీఎం దామోదర రాజనర్సింహ మంగళవారం పరామర్శించారు. మృతికి గల కారణాలను తెలుసుకొని బాధిత కుటుంబాలను ఓదార్చారు. అనంతరం మృతుల చిత్రపటాలకు పూల మాలలు వేసి నివాళులు అర్పించారు. వట్పల్లిలో రహదారిపై కార్యకర్తలతో కలిసి పాదయాత్రగా ఒక టీ పాయింట్ వరకు వెళ్లి అక్కడ కార్యకర్తలతో మాట్లాడి వెళ్లిపోయారు. ఆయన వెంట గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు దిగంబరావు, పోతులబోగడ గ్రామానికి చెందిన హబీబ్, గొర్రెకల్ గ్రామానికి చెందిన మాజీ సర్పంచులు వీరిశెట్టి వీరన్న, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు అమృతరావు తదితరులు పాల్గొన్నారు.

మంత్రిని కలిసిన అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్



నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్‌పూర్ మున్సిపల్ చైర్మెన్ తుమ్మల పాండురంగారెడ్డి తన పుట్టిన రోజును పురస్కరించుకుని రాష్ట్ర వైద్య ఆరోగ్య ఆర్థిక శాఖ మంత్రి హరీశ్‌రావును నగరంలోని ఆయన నివాసంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా హరీశ్‌రావు ఆశీస్సులు అందుకున్నారు.

ఒకే పాఠశాలకు చెందిన ముగ్గురికి ట్రిబుల్ ఐటీలో సీటు







నవతెలంగాణ-న్యాల్‌కల్

మిర్జాపూర్ (బి) ప్రభుత్వ జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన ముగ్గురు విద్యార్థులకు ట్రిబుల్ ఐటీ బాసరలో సీటు లభించింది. అర్చన, సాయికుమార్, అల్తాఫ్ అనే ముగ్గురు విద్యార్థులు ట్రిబల్ ఐటీలో సీటు సాధించడం పట్ల పాఠశాల ఉపాధ్యాయులు, తోటి విద్యార్థులు, మిత్రులు, వారి తల్లిదండ్రులు కృతజ్ఞతలు తెలియజేస్తూ అభినందించారు.



ఎమ్మెల్యే మాణిక్‌రావుతో ఢిల్లీ వసంత్ కుమార్ భేటీ

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే మాణిక్‌రావుతో సామాజిక కార్యకర్త ఢిల్లీ వసంత్ మంగళవారం భేటీ అయ్యారు. ఈనెల 10(సోమవారం)న బీఆర్ఎస్‌లో చేరుతున్న నేపథ్యంలో స్థానిక ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసినట్టు ఢిల్లీ వసంత్ తెలిపారు. జిల్లా ఇన్‌చార్జి మంత్రి హరీశ్‌రావు సూచనల మేరకు జహీరాబాద్ నియోజకవర్గంలోని పార్టీ శ్రేణులు, ముఖ్యనాయకులు, కార్యకర్తల సమన్వయం గూర్చి ఎమ్మెల్యేకు విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఢిల్లీ.వసంత్ బృందం సభ్యులు జనార్ధన్, యాసిన్ ఖాన్,మహిపాల్ యాదవ్, అశోక్ పాటిల్, పాపయ్య, రాజు, భుమన్ స్టీవెన్ సన్ తదితరులు పాల్గొన్నారు.



రూ.6 లక్షల జెడ్పీటీసీ నిధులతో సీసీరోడ్డు నిర్మాణం

నవతెలంగాణ-జోగిపేట

అందోల్ మండల పరిధిలోని అక్సాన్‌పల్లి గ్రామంలో అందోల్ జెడ్పీటీసీ ఖాదిరాబాద్ రమేష్ జెడ్పీటీసీ నిధుల నుంచి రూ.6లక్షల వ్యయంతో సీసీరోడ్డు నిర్మాణ పనులకు మంగళవారం పనులు ప్రారంభించారు. ఆర్అండ్‌బి రోడ్డు నుంచి చాకలి భాగయ్య ఇంటి వరకు, చాకలి బాగా ఇంటి నుంచి మంగలి అంబయ్య ఇంటి వరకు సీసీరోడ్డు నిర్మాణ పనులను దగ్గరుండి పర్యవేక్షించారు. అక్సాన్‌పల్లి గ్రామంలో తన సొంత నిధుల నుంచి ఇదివరకే లక్షల రూపాయలు పెట్టి అభివృద్ధి పనులు చేయించానని, ఇకముందు కూడా గ్రామాభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ నరేందర్ రెడ్డి, ఎంపీటీసీ సభ్యులు మమత రాజు, ఉప సర్పంచ్ జగదీశ్వర్, గ్రామ పెద్దలు వేమయ్య, గంగారం గౌడ్, భాగయ్య, అంబయ్య బి ఆర్ ఎస్ పార్టీ పెద్దలు పాల్గొన్నారు.

బీసీ హాస్టల్ విద్యార్థులకు ఆన్‌లైన్ అడ్మిషన్ ఎత్తివేయాలి



నవతెలంగాణ-సంగారెడ్డి

బీసీ హాస్టళ్లకు ఆన్‌లైన్ విధానాన్ని తీసుకురావడాన్ని వ్యతిరేకిస్తూ సంగారెడ్డి జిల్లా కేంద్రంలో జూనియర్ కళాశాల వద్ద ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో నిరసన చేపట్టారు. ఈ సందర్భంగా ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ.. జిల్లా కేంద్రంలో ఉన్న ప్రభుత్వ జూనియర్ కళాశాల, ఇతర ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని మండలాల నుంచి అధిక సంఖ్యలో విద్యార్థులు వచ్చి చదువుకుంటున్నారన్నారు. అయితే ఈ సంవత్సరం ప్రభుత్వం బీసీ హాస్టళ్లకు ఆన్‌లైన్ ద్వారా అప్లికేషన్ విధానాన్ని తీసుకొచ్చి విద్యార్థులను ఇబ్బందులకు గురి చేస్తున్నారన్నారు. హాస్టల్స్ సరిపోకపోతే అదనంగా హాస్టల్స్ ప్రారంభించాలి తప్పా.. ఆన్లైన్ పద్ధతితో ఇబ్బందుల గురిచేయడం సరికాదన్నారు. ఆన్‌లైన్ ద్వారా ఒక దగ్గర కాలేజ్ అయితే మరో దగ్గర హాస్టల్ రావడంతో విద్యార్థులు ప్రయాణానికి ఇబ్బంది పడి.. టీసీలు తీసుకొని ఇంటికి వెళ్ళిపోతున్న పరిస్థితి ఉందన్నారు. కాబట్టి ప్రభుత్వం తీసుకొచ్చిన ఆన్లైన్ పద్ధతిని ఎత్తివేసి పాత పద్ధతిలో ఆఫ్‌లైన్ అడ్మిషన్ తీసుకుని విద్యార్థులకు పై చదువుకు అవకాశం కల్పించాలన్నారు. లేనియెడల రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమాలు చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు ఎర్రోళ్ల మహేష్, నాయకులు రేణుకుమార్, కళాశాల విద్యార్థినిలు పాల్గొన్నారు.

మూడు ద్విచక్ర వాహనాలను ఢీకొట్టిన డీసీఎం

అక్కడికక్కడే ఇద్దరు మృతి, మరో ఇద్దరికి గాయాలు





నవతెలంగాణ-పటాన్‌చెరు

ద్విచక్ర వాహనాలను వెనుకాల నుంచి వేగంగా ఢీకొనడంతో ఇద్దరూ అక్కడికక్కడే మృతి చెందగా మరోఇద్దరు గాయాలతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఈ ఘటన పటాన్‌చెరు పోలీస్ స్టేషన్ పరిధిలోని ఇస్నాపూర్ చౌరస్తాలో మంగళవారం జరిగింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. నెల్లూరు జిల్లా నాయుడుపేటకు చెందిన వెంగళ జగదీశ్ చారి (45) (చెక్క విగ్రహాల కళాకారుడు) ఉపాధి నిమిత్తం గత ఐదు రోజుల క్రితం మండలంలోని ఇస్నాపూర్ వచ్చి స్నేహితుని రూమ్‌లో ఉంటున్నాడు. మంగళవారం మధ్యాహ్న సమయంలో భోజనం తీసుకువచ్చేందుకు స్నేహితుని స్కూటీ తీసుకుని ఇస్నాపూర్‌లోని ఇండియన్ పెట్రోల్ బంక్ జాతీయ రహదారిపై యూ టర్న్ అవుతుండగా.. అదే సమయంలో ఇస్నాపూర్‌కే చెందిన ధరావత్ రామచందర్(52), సునీల్ కచావ (స్కూటీ), ఇస్నాపూర్‌కు చెందిన మరో వ్యక్తి గోపాల్ గ్లామర్ బైక్ పై ఒకే సమయంలో యూ టర్న్ అవుతున్నారు. ఈ క్రమంలో పటాన్‌చెరు నుంచి సంగారెడ్డి వైపు వెళ్తున్న డీసీఎం వెనకాల నుంచి వేగంగా వెళ్లి.. మూడు ద్వి చక్రవాహనాలను ఢీకొట్టింది. దీంతో వెంగళ సురేష్ చారి(45), ధరావత్ రామచందర్ (52) అక్కడికక్కడే మృతిచెందగా.. సునీల్ కచావ, గోపాలుకు గాయాలయ్యాయి. వారిని ఓ ప్రైవేట్ ఆస్పత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతుడు వెంగళ సురేష్ చారి స్నేహితుడు సందీప్ ఫిర్యాదు మేరకు ఎస్సై ప్రసాదరావు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య

- 77వ వర్ధంతి సందర్భంగా ఘనంగా నివాళ్లు..



సంగారెడ్డి



జోగిపేట



వట్‌పల్లి



పుల్కల్



మునిపల్లి

నవతెలంగాణ-సంగారెడ్డి

దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి కార్యక్రమాలను జిల్లా వ్యాప్తంగా మంగళవారం ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్రపటాలకు పూలమాలలు వేసి నివాళ్లర్పించారు.

రాష్ట్ర చేనేత అభివృద్ధి సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్, జిల్లా ఎస్పీ రమణ కుమార్, అదనపు కలెక్టర్ వీరారెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు సండే మార్కెట్ ఏరియాలో గల దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణలో రైతులపై జరుగుతున్న అకృత్యాలను నిర్భయంగా ఎదిరించి సాయుధ పోరాటం చేసిన ధీశాలి దొడ్డి కొమురయ్య అన్నారు. ఆయన సాయిధ పోరాటంతో ఉద్యమానికి ఊపిరి పోసారన్నారు. తెలంగాణ రాష్ట్రం వచ్చిన తరువాత మహనీయులను గౌరవించుకుంటు న్నామన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి పాటుపడుతున్నదన్నారు. జిల్లా ఎస్పీ రమణ కుమార్ మాటాడుతూ.. ఆనాటి దొడ్డి కొమురయ్య మరణంతో రైతాంగ ఉద్యమం తెలంగాణ సాయుధ విప్లవోద్యమం వైపుగా కొనసాగిందన్నారు. భూమి,భుక్తి, విముక్తి కోసం పోరాడిన మహనీయుడు దొడ్డి కొమరయ్య అని కొనియా డారు.

అదనపు కలెక్టర్ వీరారెడ్డి మాట్లాడుతూ.. తెలంగాణ పోరాటంలో దొడ్డి కొమురయ్య దొరలు, భూస్వాముల దౌర్జన్యానికి ఎదురునిలిచి తన ప్రాణాలర్పించారన్నారు. తెలంగాణ సమాజంలో అన్యాయాన్ని ఎదురించే ధైర్యం మహనీయుల స్ఫూర్తి వల్లనే వచ్చిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ బొంగుల విజయలక్ష్మి, డీసీసీబీ వైస్ చైర్మెన్ మాణిక్యం, జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్, రెవిన్యూ డివిజనల్ అధికారి రవీందర్ రెడ్డి, డీఎస్పీ రవీందర్‌రెడ్డి, కార్పొరేటర్ పుష్పనగేష్ తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట : దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా మంగళవారం జోగిపేట క్లాక్ టవర్ వద్ద కురుమ సంఘం ఆధ్వర్యంలో వర్ధంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. కొమురయ్య చిత్రపటానికి పట్టణ కురుమ సంఘం అధ్యక్షుడు బీర్ల శంకర్ పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ.. దొడ్డి కొమరయ్య ఆశయ సాధనకు ప్రతీ ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షుడు కడల విట్టల్, కార్యదర్శి గొల్ల శరత్ బాబు, సభ్యులు రేవెల్లీ వెంకటేశం, మురళి, రేవెల్లీ మల్లేశం, గొల్ల కృష్ణ,రేవెల్లి రాజు తదితరులు పాల్గొన్నారు.

పుల్కల్ : పుల్కల్ మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ.. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో కురుమలు రాజకీయంగా ఎదగాలన్నారు. సుమారు పది అసెంబ్లీ స్థానాల్లో ఐదు పార్లమెంటు స్థానాల్లో అన్ని పార్టీల నుంచి రాబోయే ఎన్నికల్లో పోటీ చేయాల న్నారు. ఈ కార్యక్రమంలో కురుమ సంఘం మండలా ధ్యక్షుడు రమేష్, ఆందోల్ నియోజకవర్గం అధ్యక్షులు మోహన్ కురుమ, యువత మండలాధ్యక్షులు రవీందర్, బీజేపీ మండలాధ్యక్షులు బాలయ్య కురుమ, సంఘం ప్రధాన కార్య దర్శి దస్తయ్య, బీరన్న, పుల్కల్ ఉపసర్పంచ్ నర్సింలు, నాయ కులు మల్లేశం, విజయ్,దుర్గేష్, లింగం, రాజేందర్ పాల్గొన్నారు.

మునిపల్లి : మండల కేంద్రంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా మునిపల్లి మండల కురుమ సంఘం ఆధ్వర్యంలో ఘనంగా నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో అభివృద్ధి అధికారి హరి నందన్ రావు, కురుమ యువత అధ్యక్షులు మల్లేష్, ప్రధాన కార్యదర్శి వెంకటేశం, పెద్దల శంకరయ్య, బక్కన్న, యువ నాయకుడు గార్లపల్లి మల్లేశం, మల్లికార్జునపల్లి మహేష్ కురుమ తదితరులు పాల్గొన్నారు.

వట్‌పల్లి : మండల కేంద్రంలో గొల్ల కురుమ సంఘం మండలాధ్యక్షులు గొరిల్లా మల్లేష్ ఆధ్వర్యంలో ఆయా గ్రామా లకు చెందిన గొల్ల కురుమల నాయకులు దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళ్లర్పించారు. ఈ సందర్భంగా మల్లేష్ మాట్లాడుతూ.. భూమికోసం, భుక్తి కోసం ఉద్యమాన్ని నడిపిన తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొమురయ్య అని అన్నారు. ఆయన త్యాగాలను స్ఫూర్తిగా తీసుకొని గొల్ల కురుమల హక్కుల సాధన కోసం ఉద్యమించాలన్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద గొల్ల రాజు. పెద్ద గొల్ల మల్లేశం. దేవునూరు శేఖర్.ఆయా గ్రామాలకు చెందిన గొల్ల కురుమలు తదితరులు పాల్గొన్నారు.

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ఉద్యమిస్తాం

సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజు



నవతెలంగాణ-సంగారెడ్డి

భూమికోసం, భుక్తి కోసం, వెట్టి చాకిరి విముక్తి కోసం సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరవీరుడు దొడ్డి కొమురయ్య ఉద్యమ స్ఫూర్తితో జిల్లాలో ప్రజా సమస్యలపై ఉద్యమిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి గొల్లపల్లి జయరాజ్ అన్నారు. మంగళవారం స్థానిక కేవల్ కిషన్ భవన్‌లో దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా జయరాజు మాట్లాడుతూ.. దొరలకు, దేశ్ముఖ్‌లకు, జాగిర్దారులకు వ్యతిరేకంగా సాగిన తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో 1946 జూలై 4న కడివెండి గ్రామంలో నిర్వహించిన ప్రదర్శనలో అగ్ర భాగాన నిలబడి దొరల, పెత్తందారుల ఆగడాలకు వ్యతిరేకంగా నినదించిన గొప్ప పోరాట యోధులు కొమురయ్య అని కొనియాడారు. కొమురయ్య అమరత్వంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమం ఉవ్వెత్తున ఎగిసిందన్నారు. విష్ణురు దేశ్ముఖ దౌర్జన్యాలకు తిప్పికొట్టడానికి కమ్యూనిస్టు పార్టీ కడివెండి గ్రామ ంలో ఏర్పాటు చేసిన వాలంటీర్ దళం ప్రదర్శనలో పాల్గొన్న కొమురయ్యను కాల్చి చంపారన్నారు. రాష్ట్రంలో అనేకమంది పేదలు నేడు సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో ప్రభుత్వ భూముల్లో గుడిసెలు వేసుకుంటున్నారన్నారు. పేద ప్రజలకు ఇంటి స్థలాల కోసం భూమిని ఇవ్వాల్సిన బాధ్యత ప్రభుత్వంపై ఉన్నదన్నారు. దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో భవిష్యత్తులో మరిన్ని ప్రజాపోరాటాలు నిర్మిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బి. మల్లేశం, అతిమేల మాణిక్, జిల్లా కమిటీ సభ్యులు ప్రవీణ్, నాయకులు రమేష్ గౌడ్, కృష్ణ, శ్రీనివాస్, రమేష్ మహేష్ తదితరులు పాల్గొన్నారు.

వికలాంగుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి

- దేశంలో ఎక్కడలేని విధంగా రూ.4,016 పెన్షన్..
- టీఎస్ హెచ్‌డీసీ చైర్మెన్ చింతాప్రభాకర్
- 'వికలాంగుల వాయిస్ మాస పత్రిక' విడుదల



నవతెలంగాణ-సంగారెడ్డి

వికలాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం ఎంతగానో కృషి చేస్తున్నదని.. దేశంలో ఎక్కడలేని విధంగా వికలాంగులకు రూ.4016 పెన్షన్ అమలు చేస్తున్నదని తెలంగాణ రాష్ట్ర చేనేత అభివృధి సహకార సంస్థ చైర్మెన్ చింతా ప్రభాకర్ అన్నారు. సంగారెడ్డి పట్టణంలోని ఆయన క్యాంపు కార్యాలయంలో 'వికలాంగుల వాయిస్ మాస పత్రికను మంగళవారం విడుదల చేశారు. ఈ సందర్భంగా చింతా ప్రభాకర్ మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో వికలాంగులను ఆదుకునేందుకు ప్రభుత్వ పథకాల్లో 5శాతం రిజర్వేషన్స్ అమలు చేస్తున్నదన్నారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలోనూ వికలాంగులకు 5శాతం కేటాయించాలని ప్రభుత్వం సర్క్యులర్ విడుదల చేసిందన్నారు. వికలాంగుల వివాహ ప్రోత్సాహంతో పాటు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ పథకాల్లో కూడా ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. ఉమ్మడి రాష్ట్రంలో 500 ఉన్న వికలాంగుల పెన్షన్ ప్రత్యేక రాష్ట్రం ఏర్పాటు చేసిన తరువాత రూ.4,016 పెరిగిందన్నారు. నిరుద్యోగ వికలాంగులకు స్వయం ఉపాధి కోసం వికలాంగుల సహకార సంస్థ ద్వారా ఆర్థిక సాయం అందిస్తున్నామన్నారు. పోటీ పరీక్షలకు ప్రిపేర్ అయ్యేవారికి ఉచితంగా కోచింగ్ సెంటర్లు ఏర్పాటు చేస్తున్నామన్నారు. తీవ్ర వైకల్యం కలిగిన వికలాంగులకు మోటరైస్డ్ వెహికల్స్ పంపిణీ చేయడం జరుగుతున్నదన్నారు. ఎంపీ నిధుల ద్వారా బ్యాటరీ ట్రై సైకిల్స్ పంపిణీ చేస్తున్నామన్నారు. సంగారెడ్డి నియోజకవర్గంలో స్వంత స్థలం కలిగిన వికలాంగులకు గృహ లక్ష్మి పథకంలో ఇండ్లు మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. వికలాంగుల సంక్షేమం కోసం ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. హెలెన్ కెల్లార్, లూయిస్ బ్రెయిలీ స్ఫూర్తితో ముందుకు వెళ్లాలని సూచించారు. వికలాంగులకు ప్రత్యేకంగా మాస పత్రిక తేవడం అభినందనీయమన్నారు.

వికలాంగుల సంఘం రాష్ట్ర కార్యదర్శి ఏం.అడివయ్య మాట్లాడుతూ.. పత్రిక ద్వారా వికలాంగుల చట్టాలు, సంక్షేమ పథకాలను వికలాంగులలోకి తీసుకువెళ్తున్నామన్నారు. చట్టాలను అమలు చేయించుకునేందుకు వికలాంగులందరూ ఐక్యం కావాలని కోరారు. ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టుల ను భర్తీ చేయాలని కోరారు. ప్రభుత్వ కార్యాలయాలు వికలాంగులు వినియోగించుకునే విధంగా ఏర్పాటు చేయాలన్నారు. వికలాంగుల వాయిస్ మాస పత్రికను ప్రతి ఒక్కరూ ఆదరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కంది మండల జడ్పీటీసీ కొండల్ రెడ్డి, ఎన్‌పిఆర్‌డి జిల్లా గౌరవ అధ్యక్షులు ఏ. మాణిక్, కల్లుగీత కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి రమేష్ గౌడ్, ఎన్పీఆర్డీ జిల్లా అధ్యక్షులు టి. గోపాల్, కార్యదర్శి ఏం. బస్వరాజు, రాష్ట్ర సహాయ కార్యదర్శి సాయమ్మ, జిల్లా కమిటీ సభ్యులు సుధాకర్, రాములు, వీరేశం, కిష్టయ్య, నాయకులు సాగర్, వెంకయ్య, సదాశివపేట, కొండాపూర్, సంగారెడ్డి మండలాల కార్యకర్తలు పాల్గొన్నారు.



బీఆర్ఎస్ పార్టీ ఇన్సూరెన్స్ చెక్కు అందజేత

నవతెలంగాణ-జహీరాబాద్

కార్యకర్తలకు ఎల్లవేళలా అండగా ఉండాలని క్రియాశీల సభ్యులకు ఇన్సూరెన్స్ సౌకర్యాన్ని కల్పించినట్టు ఎమ్మెల్యే మాణిక్ రావు అన్నారు. ఝరాసంగం మండలంలోని బిడేకన్న గ్రామానికి చెందిన కొత్తకాపు అంజిరెడ్డికి బీఆర్ఎస్ పార్టీ నుంచి రూ.2లక్షల ఇన్సూరెన్స్ మంజూరు కాగా.. నామిని కాపు సంగమ్మకు చెక్కును అందజేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ మండలాధ్యక్షులు రచయ్యా స్వామీ, మాజీ మండల అద్యక్షులు విజేందర్ రెడ్డీ, ఝరాసంగం పట్టణ మైనారిటీ అద్యక్షుడు ఎజాస్ బాబా, సర్పంచ్ ఫోరమ్ అద్యక్షుడు జగదీశ్వర్, నాయకులు దత్తు, రాజేందర్ రెడ్డీ, సురేష్ తదితరులు పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలి

- పంచాయతీరాజ్, మున్సిపల్ అధికారులతో ఎమ్మెల్యే రివ్యూ మీటింగ్



నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ నియోజకవర్గంలో పంచాయతీరాజ్ ఆర్అండ్‌బి, మున్సిపల్ శాఖల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను త్వరగా పూర్తి చేయాలని ఎమ్మెల్యే మాణిక్‌రావు సంబంధిత అధికారులను ఆదేశించారు. స్థానిక మున్సిపల్ సమావేశం మందిరంలో ఆయా శాఖల అధికారులతో మంగళవారం నిర్వహించిన సమీక్ష సమావేశానికి ఎమ్మెల్యే అధ్యక్షత వహించి మాట్లాడారు. జహీరాబాద్ నియోజకవర్గంలో చేస్తున్న అభివృద్ధి, పెండింగ్‌లో ఉన్న పనులను త్వరగా పూర్తి చేయాల న్నారు. వర్షాకాలంలో ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సీసీరోడ్లు, సీసీడ్రైన్‌లు త్వరగా పూర్తి చేయాలన్నారు. ఆర్అండ్‌బి శాఖల నుంచి టెండర్లు వేసినా.. నేటికీ అభివృద్ధి కార్యక్రమాలు ప్రారంభానికి నోచుకోకపోవడం మంచి పరిణామం కాదన్నారు మున్సిపల్‌లో చేపడుతున్న రోడ్స్, డ్రైన్స్‌లో నాణ్యత లోపించడంతో చేసిన అభివృద్ధి కార్యక్రమాలు ఎక్కడికక్కడ గుంతల మయంగా మారుతున్నాయని.. ఈ విషయమై అధికారులు తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అర్డివో వెంక రెడ్డి, ఆత్మ కమిటీ చైర్మెన్ పెంటా రెడ్డి, బీఆర్ఎస్ పట్టణాధ్యక్షుడు సయ్యద్ మోహివుద్దిన్, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

అభివృద్ధికి ప్రతీకలుగా గ్రామాలు



నవతెలంగాణ-పటాన్‌చెరు

సీఎం కేసీఆర్ నాయకత్వంలో ప్రతి గ్రామం అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తోందని పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి అన్నారు. పటాన్‌చెరు మండలం ఘనపూర్ గ్రామంలో కోటి రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న గ్రామపంచాయతీ భవనం, ఎస్సీ కమ్యూనిటీ హాల్, సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, రూ.17 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం ప్రారంభోత్సవాల కార్యక్రమాల్లో ఎమ్మెల్యే పాల్గొన్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. గత ప్రభుత్వాల హాయంలో తీవ్ర నిర్లక్ష్యానికి, అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు సీఎం కేసీఆర్ దూర దృష్టితో.. ప్రతి గ్రామం అభివృద్ధికి ప్రతీకగా నిలుస్తోందని ఆనందం వ్యక్తం చేశారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా స్థానిక ప్రజాప్రతినిధుల సహాయ సహకారాలతో అభివృద్ధి ప్రణాళికలు రూపొందిస్తూ, కోట్ల రూపాయల నిధులు కేటాయిస్తున్నామన్నారు. ప్రభుత్వ కార్యాలయాలకు శాశ్వత భవనాలు నిర్మించడంతోపాటు ప్రతి కాలనీలో అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, సిసి రోడ్లు నిర్మిస్తున్నామన్నారు. గ్రామాల్లో పారిశుద్ధ్యం, పచ్చదనం పెంపొందించడానికి ఎవెన్యూ ప్లాంటేషన్, నర్సరీలతో పాటు ట్రాక్టర్లు సైతం అందించడం జరిగిందని తెలిపారు. జనాభా ఆధారంగా నిధులు మంజూరు చేయడంతో పాటు పూర్తి పారదర్శకతతో అభివృద్ధి పనులు చేపడుతన్నామని తెలిపారు. ప్రజలు అభివృద్ధిలో భాగస్వామ్యం అయినప్పుడే అభివృద్ధికి సార్ధకత చేకూరుతుందని అన్నారు. ఇంట్లో సంక్షేమం ఇంటి ముంగిట అభివృద్ధి నినాదంతో బీఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తున్నదన్నారు. రాబోయే అసెంబ్లీ ఎన్నికల్లో సీఎం కేసీఆర్ ప్రభుత్వానికి హ్యాట్రిక్ విజయాన్ని అందించాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమాల్లో ఎంపీపీ సుష్మా శ్రీ వేణుగోపాల్ రెడ్డి, జెడ్పీటీసీ సుప్రజా వెంకట్ రెడ్డి, గ్రామ సర్పంచ్ కావ్య కాశిరెడ్డి, ఎంపీటీసీ నీనా చంద్రశేఖర్ రెడ్డి, నాయకులు దశరథ్ రెడ్డి, వెంకట్ రెడ్డి, స్థానిక ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

కనీస వేతనం రూ.26వేలుగా నిర్ణయించాలి



నవతెలంగాణ-సదాశివపేట

రాష్ట్రంలో 73 షెడ్యూల్ ఎంప్లాయిమెంట్స్‌లో పనిచేస్తున్న కార్మికులకు గత 15 ఏండ్లుగా కనీస వేతనాలు సవరించకుండా కార్మికుల జీవితాలతో పాలకవర్గాలు చెలగాటమాడుతున్నా యని.. వేతనాల జీ.ఓలను సవరించి కనీస వేతనం రూ.26 వేలుగా నిర్ణయించాలని సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు వి.ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. రాష్ట్ర వ్యాప్తంగా ఈనెల 4 నుంచి 13వ తారీకు వరకు నిర్వహించనున్న జీపు జాత పోస్టర్‌ను స్థానిక సీఐటీయూ ఆఫీస్‌లో మంగళవారం ఆవిష్కరి ంచారు. ఈ సందర్భంగా ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ.. ప్రతీ ఐదేండ్లకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా చట్టబద్ధంగా ప్రభుత్వం వేతనాలు సవరించాలన్నారు. అయితే 2014లో కొత్త రాష్ట్రం ఏర్పడిన తర్వాత నుంచి నేటి వరకు కూడా బీఆర్ఎస్ ప్రభుత్వం వేతనాలు సవరించలేదన్నారు. కనీస వేతనాల పెంపుదల కోసం, కార్మిక చట్టాల అమలు కోసం పదేండ్లుగా వివిధ రూపాల్లో సీఐటీయూ పోరాటాలు చేస్తున్నదన్నారు. అనేక పరిశ్రమలు కార్మికులతో పన్నెండు గంటలు పని చేయించుకొని శ్రమదోపిడికి గురి చేస్తున్నాయన్నారు. కాబట్టి కాంట్రాక్ట్ కార్మికులకు కనీస వేతనం రూ.26 వేలు డిమాండ్ చేస్తూ చేపట్టిన జీపు జాత ఈనెల ఆరో తారీకున సదాశివపేట పట్టణానికి వస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు జి.శ్రీనివాస్, ఎన్.శ్రీనివాస్, సంజీవులు, వీరేశం, అశోక్, పద్మారావు, నర్సింలు, రాజు, లక్ష్మీనారాయణ, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు, ఫ్యాన్‌లు అందజేత



నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని పెద్దచెల్మడ ప్రాథమిక పాఠశాలకు గ్రామా నికి చెందిన డాక్టర్ అలాం కుర్చీలను, ఫ్యాన్‌లను అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ప్రధానోపాధ్యా యులు సాయిబాబా, ఉపాధ్యాయులు కిష్టయ్య, అజయ్, లావణ్య తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ హాస్టల్లో పనిచేయని ఆర్‌ఓ ప్లాంట్

- 640 మంది విద్యార్థులు ఒకే బోరుతో నీటి సౌకర్యం..
- మరుగుదొడ్ల మరమ్మతులేక విద్యార్థులు అవస్థలు
- వెంటనే సమస్యలన్నింటినీ పరిష్కరించాలి



నవతెలంగాణ-కొండాపూర్

'పాఠశాలలో సమస్యలపై సర్వేలో భాగంగా' మండల పరిధిలోని సంక్షేమ (సీఓఈ) హాస్టల్‌ను కుల వివక్ష వ్యతిరేక పోరాట సంఘం (కేవీపీఎస్) సభ్యులు మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా కేవీపీఎస్ జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ.. హాస్టల్లో ముఖ్యంగా అవసరమైన తాగునీటిని శుద్ధిచేసే యంత్రం గత రెండేండ్లుగా రిపేరుకు వచ్చినా.. మిషన్ భగీరథ నీళ్ళు వస్తున్నాయనే నెపంతో బాగు చేయట్లేదన్నారు. దీంతో విద్యార్థులు తాగునీటికి తీవ్ర ఇబ్బందులు పడుతున్నారన్నారు. గురుకుల పాఠశాలలో 640 మంది విద్యార్థులు ఉన్నా.. ఒకే బోరు ఉందని, అదనంగా బోర్లు ఏర్పాటు వేయాలన్నారు. పాఠశాలలో మరుగదొడ్లు, వాటికి డోర్లు లేకపోవడం తో విద్యార్థులు ఇబ్బంది పడుతున్నారన్నారు. మరుగుదొడ్లను వెంటనే మరమ్మతులు చేయాలని, పారిశుద్ధ్య నిర్వహణ చేయాలన్నారు. విద్యార్థులకు అవసరమైన ఆట వస్తువులు అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. హాస్టల్ చుట్టూ ఉన్న ప్రహరీ గోడ సుమారు 30 మీటర్లు కూలిపోయి ఉందని.. అయితే పక్కన ఉన్న పెద్దాపూర్ నుండి తొగర్‌పల్లి వెళ్లలే రహదారి రద్దీగా ఉంటుందని.. సాయంత్రం పిల్లలు అటువైపు వెళ్తే ప్రమాదం జరిగే అవకాశమున్నదన్నారు. ప్రహరి గోడను వెంటనే నిర్మించాలని, పిల్లలు పడుకునే రూముల పక్కన ఉన్న పిచ్చి మొక్కలను గడ్డిని తొలగించాలన్నారు. ఈ కార్యక్రమంలో కేవీపీఎస్ జిల్లా సహాయ కార్యదర్శి రామచందర్, నాయకులు మధు, అనిల్ తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ 3
మెదక్
బుధవారం 05 జులై 2023



అంతారం గ్రామ పంచాయతీ సందర్శించిన ఎంపీడీవో



నవతెలంగాణ-చిలిపిచేడ్

ప్రతి గ్రామ పంచాయతీలు ఏడు రిజిస్టర్లు పంచాయతీ కార్యదర్శులు తప్పనిసరిగా పాటించాలని ఎంపీడీవో శశి ప్రభ అన్నారు. మంగళవారం మండల పరిధిలోని అంతారం, సామ్లు తాండ, రహీంగూడ, సోమక్కపేట్ గ్రామ పంచాయతీలో సందర్శించి ఎంపీడీవో శశి ప్రభ పలు రకాల రికార్డులు తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఎంపీడీవో శశి ప్రభ మాట్లాడుతూ గ్రామ పంచాయతీలలో జాబ్ కార్డ్ అఫిడేషన్, ఏడు రిజిస్టర్లను సందర్శించి తనిఖీ చేశామన్నారు. ఈ కార్యక్రమంలో ఏపీవో శ్యామ్, ఇన్చార్జి ఎంపిఓ తిరుపతి, ఈసి భగవాన్ రెడ్డి, పంచాయతీ కార్యదర్శులు రవి శంకర్ రెడ్డి, మనోజ్ చారి తదితరులు పాల్గొన్నారు.

6 నుంచి పంచాయతీ కార్మికుల సమ్మె



గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్

నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

గ్రామపంచాయతీ కార్మికులు సిబ్బంది సమస్యల పరిష్కారం కోసం ఈ నెల 6వ తేది నుంచి రాష్ట్రవ్యాప్తంగా సమ్మె చేపట్టనున్నారని గ్రామపంచాయతీ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి ఆసిఫ్ తెలిపారు మనోహరాబాద్ మండల కేంద్రంలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. గ్రామపంచాయతీ కార్మికుల సమస్యల పరిష్కారం కోసం రాష్ట్రవ్యాప్తంగా అన్ని యూనియన్లు జేఏసీగా ఏర్పడి రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ కమిషనర్‌కు 17 డిమాండ్లతో సమ్మె నోటీస్ ఇచ్చామన్నారు రాష్ట్రప్రభుత్వం గ్రామపంచాయతీ కార్మికులపైన చిత్తశుద్ధి లేదన్నారు. 6వ తేదీ నుంచి అన్ని మండల కేంద్రాలలో గ్రామపంచాయతీ కార్మికులు సిబ్బంది పనులు మాని సమ్మె చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో స్వామి అంజయ్య రమేష్. దేవమ్మ బాలమణి శోబ ఏలమ్మ తదితరులు పాల్గొన్నారు.

వ్యవసాయ మార్కెట్ కమిటీ ఏర్పాటయ్యేనా?

- వంటి మామిడి నుంచి విడిపోయిన మార్కెట్ తూప్రాన్ మనోహరాబాద్‌లతో ఏర్పాటు
- ప్రారంభమై ఆరునెలలు గడుస్తున్నా కమిటీ ఏర్పాటు చేయడంలో అలసత్వం
- క్రమిటీ లేక నిర్వాహణ కరువు



నవతెలంగాణ-తూప్రాన్ రూరల్ (మనోహరాబాద్)

తూప్రాన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్‌కు కమిటీ ఎప్పుడు ఏర్పాటు అవుతుందో తెలియని పరిస్థితి నెలకొంది. మార్కెట్‌ను ప్రారంభించి ఆరు నెలలు గడుస్తున్నా ఇప్పటి వరకు ప్రభుత్వం కమిటీ ఏర్పాటుపై దృష్టి సారించడం లేదు,. దాంతో నూతనంగా ఏర్పాటు చేసిన వ్యవసాయ మార్కెట్‌కు నిర్వాహణ లేక మూలన పడుతుంది. కమిటీని ఏర్పాటు చేస్తే మార్కెట్ నిర్వాహణ కమిటీ చూసుకుంటుంది. కానీ కమిటీ ఏర్పాటు చేయకపోవడంతో నూతన భవనం నిర్వహణ లేకుండా పోయింది. అలాగే నూతనంగా ఏర్పడిన వ్యవసాయ మార్కెట్‌కు కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేస్తారో అంటూ ఆశావాహ రాజకీయ నాయకులు ఎదురు చూస్తున్నారు. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన అనంతరం జిల్లా పునర్విభజన కావడంతో నియోజకవర్గంలోని వంటి మామిడి వ్యవసాయ మార్కెట్‌లో తూప్రాన్ మండలం ఉండేది. కాగా జిల్లాల పునర్విభజనతో తూప్రాన్ మనోహరాబాద్ మండలాలను కలిపి వ్యవసాయ మార్కెట్‌గా ఏర్పాటు చేశారు. దాంతో తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని అల్లాపూర్ శివారులో మార్కెట్ ఏర్పాటుకై 20 ఎకరాల భూమిని సేకరించారు. మార్కెట్ యార్డు నిర్మాణానికి రూ.3.53 కోట్ల నిధులను మార్కెటింగ్ శాఖ ద్వార మంజూరయ్యాయి. అనంతరం మంత్రి హరీశ్‌రావ్ 2017 జూలై 21న భూమి పూజ చేశారు. కాగా పలు కారణాల వల్ల నిర్మాణం ఆరేళ్ళ పాటు కొనసాగి నిర్మాణం పూర్తి కావడంతో ఈ సంవత్సరం జనవరి 9న మంత్రి హరీశ్‌రావ్ ప్రారంభించారు. వ్యవసాయ మార్కెట్‌ను ప్రారంభించి ఆరునెలలు గడుస్తున్నా ప్రభుత్వం మార్కెట్ కమిటీపైన దృష్టి సారించడం లేదు. దాంతో నూతనంగా నిర్మించిన మార్కెట్ నిర్వహణ లేకుండా పోయింది. కమిటీ ఏర్పాటు చేస్తే మార్కెట్ నిర్వహణ కమిటీ బాధ్యతగా ఉండేది. గతంలో వంటి మామిడి వ్యవసాయ మార్కెట్‌లో తూప్రాన్‌కు ప్రాతినిధ్యం ఉండేది కానీ మార్కెట్ విభజన జరగడంతో మార్కెట్‌లో ఎలాంటి ప్రాతినిధ్యం లేకుండా పోయింది. నూతనంగా నిర్మించిన వ్యవసాయ మార్కెట్‌కు కమిటీని ఎప్పుడు ఏర్పాటు చేస్తారో అంటూ ఆశావాహ నాయకులు ఎదురుచూస్తున్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి తూప్రాన్ వ్యవసాయ మార్కెట్‌కు నూతన కమిటీని ఏర్పాటు చేయాలని ఆశావాహ నాయకులు కోరుకుంటున్నారు.

క్రీడా పాఠశాలకు క్రీడాకారుల ఎంపిక





నవతెలంగాణ-తూప్రాన్ రూరల్/మనోహరాబాద్

మండల స్థాయి క్రీడాకారుల ఎంపిక ప్రక్రియను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, జేఎంజే పాఠశాలలోని క్రీడా మైదానంలో నిర్వహించినట్లు మండల నోడల్ అధికారి వేంకట స్వామి తెలిపారు. మండలం నుంచి 4, 5వ తరగతిలో బాల బాలికలకు ఎంపిక ప్రక్రియ నిర్వహించినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండలంలోని అన్ని గ్రామాల నుంచి సుమారు 15 మంది బాలురు,15 మంది బాలికలు పాల్గొన్నారని తెలిపారు. ఈ ఎంపికలో 4వ తరగతి బాలుర విభాగంలో సిహెచ్ దీక్షత్-మనోహరాబాద్, 5వ తరగతి బాలుర విభాగంలో శ్రీనిత్ రెడ్డి-మనోహరాబాద్, రాకేష్-ముప్పిరెడ్డి పల్లి,5వ తరగతి బాలికల విభాగంలో మాధవి-లింగారెడ్డి పెట్, హారిక-పోతారం, మేఘన-జీడిపల్లి విద్యార్థులు జిల్లా స్థాయి ఎంపిక పోటీలకు అర్హత సాధించారని తెలిపారు, ఈ కార్యక్రమంలో మండల క్రీడల కో ఆర్డినేటర్ శ్రీమతి మంజుల, వ్యాయామ ఉపాధ్యాయలు శ్యామ్ సుందర్, జ్యోతి, సురేష్, ఎన్ ఎం శ్రీమతి వినోద, సిఆర్‌పి శ్రీమతి శిరీష, కో ఆర్డినేటర్ శ్రీశైలం సీనియర్ క్రీడాకారులు ప్రసాద్, సతీష్‌లు పాల్గొన్నారని తెలిపారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేసిన ఎమ్మెల్యే



నవతెలంగాణ-నిజాంపేట

సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను మెదక్ ఎమ్మెల్యే పద్మ దేవేందర్ రెడ్డి మంగళవారం బాధితులకు అందజేశారు. మహమ్మద్ ఇబ్రహీం, ఆముద రుచిత, నాయిని బాలలక్ష్మి అజీరా బేగంలకు ఎమ్మెల్యే చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం కేసీఆర్ సీఎంఆర్ఎఫ్ పథకము ప్రవేశపెట్టి ఎంతో మంది పేదలకు ఉపయోగపడుతున్నారన్నారు. ప్రభుత్వ ఆసుపత్రులేగాక కార్పోరేట్ ఆసుపత్రులలో శస్త్ర చికిత్సలు చేయించుకున్న వారికి ప్రభుత్వం సీఎంఆర్ఎఫ్ చెక్కులను అందజేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేశెట్టి సిద్ధ రాములు, మాజీ పిఏసిఎస్ చైర్మన్ పప్పుల కిష్టారెడ్డి, ముస్తఫా, నాయిని లక్ష్మణ్, మహమ్మద్ రియాజ్ తదితరులు పాల్గొన్నారు

బాసర త్రిబుల్ ఐటీకి ఇద్దరు విద్యార్థుల ఎంపిక



నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం మక్కా రాజుపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థులు జి. యశ్వంత్ రెడ్డి, పి. సాయి చరణ్ రెడ్డిలు బాసర త్రిబుల్ ఐటీకి పాఠశాల నుండి ఎన్నిక కావడం జరిగిందని పాఠశాల ప్రధానోపాధ్యాయులు అమర శేఖర్ రెడ్డి తెలిపారు. ఉపాధ్యాయ బృందం , పాఠశాల చైర్మన్ లు అభినందించారు.

ఎంపీని కలిసిన చిన్న శివనూర్ సర్పంచ్

నవతెలంగాణ-చేగుంట

చేగుంట మండలం చిన్న శివనూర్ సర్పంచ్ కొఠారి అశోక్, ఉప సర్పంచ్ పాక స్వామిలు మెదక్ పార్లమెంటు సభ్యులు కొత్త ప్రభాకర్ రెడ్డిని హైదరాబాద్ పార్టీ కార్యాలయంలో మంగళవారం మర్యాదపూర్వకంగా కలిశారు. గ్రామ సర్పంచ్ కోటార్ అశోక్ గ్రామ అభివృద్ధి కోసం నిధులు మంజూరు చేయాలని ఎంపీని కోరడంతో ఎంపీ గ్రామ అభివృద్ధికి తమ నిధులు మంజూరు చేసి సహకరిస్తానని హామీ ఇచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో విద్యా కమిటీ చైర్మన్ సంతోషి స్వామి, పాలకవర్గ సభ్యులు, తదితరులు పాల్గొన్నారు.

నోటు పుస్తకాల పంపిణీ



నవ తెలంగాణ-మెదక్ రూరల్

మండల పరిధిలోని మక్త భూపతిపూర్ జిల్లా పరిషత్ ఉన్నంత పాఠశాల విద్యార్థులకు మంగళవారం నోటు పుస్తకాలను అందజేశారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల మక్త భూపతిపూర్‌లో విద్యా కమిటీ చైర్మన్ ముష్టి శ్రీనివాస్, ప్రధాన ఉపాధ్యాయులు రఫత్ సుల్తానా చేతుల మీదుగా విద్యార్థులకు నోటు పుస్తకాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు కూడా పాల్గొన్నారు. సీఎంకు విద్యార్థులు ధన్యవాదాలు తెలిపారు.

డ్రీమ్ సీడర్ ద్వారా ఖర్చు తక్కువ లాభం ఎక్కువ



ఏఈఓ వందన

నవతెలంగాణ-వెల్దుర్తి

డ్రీమ్స్ లీడర్ ద్వారా పంటను సాగు చేసుకున్నట్లయితే ఖర్చు తక్కువ రైతుకు లాభం ఎక్కువ వస్తుందని ఏఈఓ వందన అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని తోట నరసింహులు అనే రైతు గ్రీన్ ఫీడర్ ద్వారా సాగుచేసే విధానాన్ని పరిశీలించారు. ఇలాంటి వ్యవసాయ పద్ధతుల వలన ఎకరానికి 8 నుంచి 10 కిలోల వరకు వరి విత్తనాలు సరిపోతాయన్నారు కూలీలు లేకుండా నేరుగా ఇంటి వారే ఉపయోగించుకోవచ్చన్నారు. నారుమడి ద్వారా సాగు చేసే విధానం వలన రైతులకు నష్టం జరుగుతుందన్నారు. నారుమడి వేయడానికి ఎకరానికి 25 నుంచి 30 కేజీలు వరి ధాన్యం అవసరం ఉంటుందన్నారు. పెరగడానికి 30 రోజుల సమయం పడుతుందన్నారు రూ.1000 నుంచి రూ.2000 వరకు ఖర్చవుతుంన్నారు. నాటు వేయడానికి కూలీల ఖర్చు అధికమవుతుందన్నారు అందుకు వ్యవసాయ దారులు డ్రీం సీడర్ వెదజల్లే పద్ధతిని ఉపయోగించి సాగు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో రైతు తోట నరసింహులు, తదితరులు ఉన్నారు

ఎంపీపీ సహకారంతో పద్మశాలి భవనం పూర్తి



నవతెలంగాణ-వెల్దుర్తి

మండల పరిధిలో మానేపల్లి గ్రామంలో గత 8 సంవత్సరాల నుంచి అసంపూర్తిగా ఉన్న భవనాన్ని ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి సహకారంతో పూర్తయినట్లు ఆ గ్రామ పద్మశాలీలు తెలిపారు. తమ గ్రామానికి చెందిన ఎంపీపీ అయినందువల్లనే భవనాన్ని పూర్తి సహకారంతో పనులు పూర్తి చేశారని, త్వరలోని ప్రారంభిస్తామన్నారు.

సబ్సిడీ కింద స్ప్రింక్లర్లు



నవతెలంగాణ-మర్కుక్

సబ్సిడీ కింద స్ప్రింక్లర్లు అవసరమున్న రైతులు మండల కేంద్రమైన మర్కుక్ రైతు వేదికలో సతీష్ (9951610407)ను సంప్రదించాలని మండల వ్యవసాయాధికారి డా.టి.నాగేందర్ రెడ్డి తెలిపారు. స్ప్రింకర్లు అవసరమున్న రైతులు పట్టా పాస్ బుక్ జిరాక్స్, ఆధార్ కార్డ్ జిరాక్స్, 1 బి జిరాక్స్, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్, కరెంట్ బిల్ జిరాక్స్, మీ సేవలో రిజిస్ట్రేషన్ చేసిన ఫామ్, పాస్ ఫొటోస్, కులం సర్టిఫికెట్ (బిసి,ఎస్సీ, ఎస్టీ,)లకు, బాండ్ పేపర్ నోటరీ సంబంధిత పత్రాలు జత చేసి రైతు వేదికలో ఇవ్వాలని సూచించారు.

పంచాయితీ కార్మికుల నిరవధిక సమ్మెకు నోటీసు



నవతెలంగాణ-నార్సింగి

పంచాయితీ కార్మికులను పర్మనెంటు చేయాలని, తమ డిమాండ్లను నెరవేర్చాలని లేదా నిరవధిక సమ్మె చేస్తామని హెచ్చరిస్తూ నార్సింగి మండలం ఎంపీఓ సతీష్, సర్పంచుల ఫోరమ్ అధ్యక్షుడు ఎర్రం అశోక్ గుప్తాలకు 'తెలంగాణ గ్రామ పంచాయితీ ఉద్యోగ కార్మిక సంఘాల జేఏ.సి నాయకులు సమ్మె నోటీసులు అందజేశారు. ఈ సందర్భంగా కార్మిక నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా 12769 గ్రామ పంచాయతీలలో దాదాపు యాభై వేల పారిశుధ్య కార్మికులు, స్వీపర్లు, పంపు ఆపరేటర్లు, ఎలక్ట్రీషియన్లు, డ్రైవర్లు, కారొబార్, బిల్ కలెక్టర్లు వివిధ కేటగిరిలలో నర్సరీలో, వైకుంఠ ధామంలో, ఉద్యానవనాలలో, కార్యాలయాల్లో పనిచేస్తున్నారని, గత 20-30 సంవత్సరాల నుంచి పని చేస్తున్నా నేటికీ ఉద్యోగ భద్రత, కనీస వేతనం, పనికి గుర్తింపు గానీ, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాద భీమా లాంటి ప్రభుత్వ పథకాలు కానీ అందడం లేదని వాపోయారు. గ్రామ పంచాయితీ కార్మికుల అందరినీ పర్మనెంటు చేయాలని డిమాండ్ చేశారు. పీఆర్సీలో నిర్ణయించిన విధంగా పంచాయితీ సిబ్బందికి రూ.19 వేల జీతం చెల్లించాలని, ఆ లోపు జీ.ఓ 60 లో పేర్కొన్న విధంగా సిబ్బందికి రూ.15,600/- చెల్లించాలని, కారోబార్, బిల్ కలెక్టర్ స్కిల్డ్ సిబ్బందికి రూ.19,500/- జీతం చెల్లించాలని, కారోబర్, బిల్ కలెక్టర్ లను అసిస్టెంట్ పంచాయితీ కార్యదర్శులుగా ప్రమోషన్ ఇవ్వాలని, అలాగే మల్టీ పర్పస్ కార్మికుల విధానాన్ని రద్దు చేసి పాత పద్ధతి లో వివిధ పనులకు వివిధ కార్మికులను నియమించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఏర్పడి 9 పూర్తవుతున్న తమ సమస్యలు ప్రభుత్వం పరిష్కరించడం లేదని, తక్షణమే ప్రభుత్వం తమ సమస్యలు పరిష్కరించనీ ఎడల తాము ఐడి ఆక్ట్ 1947 సెక్షన్ 22ను అనుసరించి నిరవధిక సమ్మె బాట పడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు, కార్మికులు శ్రీనివాస్, స్వామీ, రాజు లక్ష్మీ, నాగరాజు, రామస్వామి తదితరులు పాల్గొన్నారు.

జూలై 10న అంగన్వాడి ఉద్యోగుల కోర్కెల రోజు



ఐసీడీఎస్ డీడబ్ల్యుఓకు వినతి పత్రం అందజేత

నవతెలంగాణ-మెదక్ : జూలై 10వ తేదీన జరిగే అంగన్వాడి ఉద్యోగుల కోర్కెల దినోత్సవాన్ని జయప్రదం చేయాలని అంగన్వాడి యూనియన్ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు, సీఐటీయూ జిల్లా కార్యదర్శి అన్నపూర్ణ, నర్సమ్మ, బస్వరాజు పేర్కొన్నారు. మంగళవారం ఐసీడీఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జూలై 10వ తేదీన అంగన్వాడీ ఉద్యోగుల కోర్కెల దినం భారతదేశ వ్యాప్తంగా అన్ని రాష్ట్రాలలో, జిల్లాల్లో అన్ని ప్రాజెక్టలలో జరుగుతుందన్నారు. ఐసీడీఎస్ ఏర్పడి 48 సంవత్సరాలు అయినప్పటికీ ఇప్పటి వరకు అంగన్వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేయకుండా గౌరవ వేతనం పేరుతో అంగన్వాడి ఉద్యోగులతో వెట్టి చాకిరి చేయిస్తుందన్నారు. తక్కువ వేతనాలు చెల్లించి ఎక్కువ పని గంటలు పని చేయిస్తున్నట్లు తెలిపారు. ఐసీడీఎస్‌ను రెగ్యులర్ చేయక పోగా ఐసీడీఎస్‌లో నూతన జాతీయ విద్యా విధానం అమల్లోకి కేంద్ర ప్రభుత్వం తెస్తుందన్నారు. ఐసీడీఎస్ కు సరిపడా బడ్జెట్ పెంచకుండా, పెండింగ్ బిల్లులు చెల్లించకుండా అన్యాయం చేస్తుందన్నారు. అంగన్వాడీ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని, ఇతర సమస్యలను పరిష్కరించాలని కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జిల్లాలోని అన్ని ప్రాజెక్టలలో అంగన్వాడి టీచర్స్, హెల్పర్స్, మినీ టీచర్స్ అందరూ తప్పకుండా పాల్గొనాలని కోరారు.

దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో ప్రజా ఉద్యమాలు















నవ తెలంగాణ-మెదక్ టౌన్

మెదక్ జిల్లా కేంద్రంలోని హమాలి కాలనీ, భగత్ సింగ్ నగర్ లో గుడిసెల పోరాట కమిటీ ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా గుడిసెల పోరాట కమిటీ సభ్యురాలు సిద్దమ్మ మాట్లాడుతూ గుడిసెల పోరాటం గత ఆరు నెలల నుండి కొనసాగుతున్నదని అన్నారు. ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్నామని, ప్రభుత్వ అధికారులు గతంలో పట్టాలిచ్చి పొజిషన్ చూపకపోవడం దారుణమన్నారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పోరాటాన్ని కొనసాగిస్తున్నామన్నారు. దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో ప్రభుత్వం పట్టాలు ఇచ్చేవరకు పొజిషన్ చూపేవరకు పోరాటం కొనసాగిస్తామన్నారు. కొంత మంది రియల్ ఎస్టేట్ దారులు ప్రభుత్వ భూమిపై కన్నేసి తమపై దాడికి ప్రయత్నం చేస్తూ తమ గుడిసెలకు నిప్పు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రైవేటు వ్యక్తులకు భయపడబోమని దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో పోరాటం కొనసాగిస్తామన్నారు. ప్రభుత్వ అధికారులు స్పందించకపోతే పోరాటం ఉధృతం చేస్తామన్నారు. ఈ పోరాటం కొనసాగింపే దొడ్డి కొమురయ్యకు నిజమైన నివాళులన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకులు సౌఖద్, గుడిసెల పోరాట సభ్యులు లక్ష్మి, కమల, మాణిక్యం, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-సిద్దిపేట అర్బన్

భూమికోసం భుక్తి కోసం వ్యక్తి చాకిరి విముక్తి కోసం వీర తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో తొలి అమరుడైన దొడ్డి కొమరయ్య స్ఫూర్తితో బలమైన ఉద్యమాలు నిర్మిస్తామని సీపీఐ(ఎం) జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు శశిధర్ అన్నారు. కొమరయ్య 77వ వర్ధంతి సందర్భంగా మంగళవారం సిద్దిపేట సీపీఐ(ఎం) కార్యాలయంలో ఆయన చిత్రపటానికి నివాళి అర్పించారు. ఈ సందర్భంగా శశిధర్ మాట్లాడుతూ తెలంగాణ రైతాంగ సాయుధ పోరాటంలో కొమరయ్య పోరాట స్ఫూర్తిని గుర్తు చేశారు. భవిష్యత్తులో రాష్ట్ర వ్యాప్తంగా సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో కూలి పోరాటాలు నిర్వహిస్తామని పాలకులు అనుసరిస్తున్న విధానాలకు వ్యతిరేకంగా ఉద్యమాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సీఐటీయూ జిల్లా కార్యదర్శులతో సభ్యులు గోపాలస్వామి, రవికుమార్, ప్రశాంత్, నాయకులు శిరీష, అరవింద్, ఆంజనేయులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-నంగునూరు

తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్య కురుమ 77వ వర్ధంతిని మంగళవారం సిద్దన్నపేట ఎక్స్ రోడ్డులో నంగునూరు మండల కురుమ సంఘం అధ్యక్షులు, ఎంపీటీసీ బెదురు తిరుపతి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులార్పించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాట రైతాంగ వీరుడు, నైజాం తూటాలకు నేలకొరిగిన తొలి అమరుడైన దొడ్డి కొమురయ్య అడుగు జాడల్లో నడవలన్నారు. నిజాం నిరంకుశ వెట్టి చాకిరి పాలనకు వ్యతిరేకంగా పోరాడి తుపాకీ గుండుకు నెలకొరిగిన ఉద్యమకారుడు, తెలంగాణ సాయుధ పోరాట తొలి అమరుడు దొడ్డి కొమురయ్యేనన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ బెదురు తిరుపతి, కురుమ సంఘం సభ్యులు బెదురు మల్లేశం, నకిర్త రాజమల్లు, బెదురు నర్సింలు, కొన్నె రాములు, బెదురు కైలాస్, బట్ట కనకవ్వ, ఏట్ల సాయి, బెదురు అనిల్, తడకపల్లి రాజు, తడకపల్లి ప్రశాంత్, ఓరిగంటి సంపత్, తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-గజ్వేల్

తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు దొడ్డి కొమురయ్య అని ఆయన పోరాటాన్ని కాంగ్రెస్ పార్టీ ఆదర్శంగా తీసుకుంటున్నదని సిద్దిపేట జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు, గజ్వేల్ మాజీ ఎమ్మెల్యే నర్సారెడ్డి అన్నారు. మంగళవారం దొడ్డి కొమురయ్య వర్ధంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ సాయుధ పోరాటం ప్రారంభమవడానికి భూమికోసం, భుక్తికోసం, విముక్తి ఉద్యమంగా పోరాటం మారడానికి దొడ్డి కొమరయ్య అమరత్వమే ప్రధాన కారణమన్నారు. తెలంగాణ సాయుధ పోరాటం చరిత్ర అని తలుచుకోగానే మొదటగా స్ఫురణకు వచ్చే వ్యక్తి దొడ్డి కొమరయ్య. ఉమ్మడి వరంగల్ జిల్లాలోని కడివెండి గ్రామంలో ఒక సాధారణ కురుమ కులానికి చెందిన గొర్రెల కాపరుల కుటుంబములో జన్మించిన కొమరయ్య ఒక మహోన్నత ఉద్యమానికి ఊపిరి పోసినట్లు ఆయన గుర్తు చేశారు. కార్యక్రమంలో పిసిసి రాష్ట్ర కార్యదర్శి నాయిని యాదగిరి, గజ్వేల్ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బయ్యారం మల్లారెడ్డి, గజ్వేల్ పట్టణ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి నక్క రాములు గౌడ్, గజ్వేల్ మండలం యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు రాజశేఖర్ రెడ్డి, కొడకండ్ల మాజీ ఎంపీటీసీ అంజి యాదవ్, కాంగ్రెస్ నాయకులు వెంకట్ రెడ్డి, శివారెడ్డి, వహీద్ ఖాన్, జహంగీర్ భాయ్, పట్టణ పార్టీ కోశాధికారి తిరుపతి సంగుపల్లి మల్లేశం, హుస్సేన్, భాగయ్య సిద్దిపేట జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షురాలు ఆంశారెడ్డి కూడా పాల్గొన్నారు.

నవ తెలంగాణ- సిద్దిపేట

తెలంగాణ భగత్ సింగ్ దొడ్డి కొమురయ్య వర్ధంతినీ నిర్వహించినట్లు బీడీఎస్ఎఫ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు దబ్బేట ఆనంద్ తెలిపారు. మంగళవారం దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వరంగల్ జిల్లా కడవెండి గ్రామంలో గొర్రె కాపరుల కుటుంబంలో 1927 లో జన్మించారని, నిజాం పాలనకు వ్యతిరేకంగా పోరాటం చేశారన్నారు. దొరల పీడన భరించలేక ప్రజలు తిరగబడ్డారని, ఆ పోరాటంలో దొరలు చేసిన కాల్పులలో కొమరయ్య అక్కడికక్కడే మరణించాడన్నారు. ప్రతి ఒక్కరూ ఆయనను స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో చందు, రాజేందర్, వెంకటేష్, రవి, తదితరులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-మద్దూరు

దొడ్డి కొమురయ్య సేవలు మరువలేని గొర్రెల మేకల పెంపకదారుల సొసైటీ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు ఆలేటి యాదగిరి అన్నారు. ఈ సందర్భంగా మద్దూరు మండల కేంద్రంలో మద్దూరు కురుమ సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దొడ్డు కొమురయ్య వర్ధంతి వేడుకలకు హాజరై దొడ్డి కొమురయ్య చిత్రపటానికి పూలమాలలు వేసిన అనంతరం ఆలేటి యాదగిరి మాట్లాడుతూ నిజాం రజాకర్లపై దొర పెత్తనాలపై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప యోధుడు దొడ్డి కొమురయ్య అని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో మద్దూరు ఉప సర్పంచ్ ఎం డి ఆరిఫ్, కురుమ సంఘం అధ్యక్షులు నర్సింలు, కుమార్, మల్లేశం, రాజు, కొమురయ్య, మల్లయ్య, ఐలయ్య ,నరసింహులు పాల్గొన్నారు.

నవతెలంగాణ-తొగుట

దొడ్డి కొమురయ్య స్ఫూర్తితో తెలంగాణ రాష్ట్రం సాధించుకున్నామని పిఏసీఎస్ చైర్మన్ కన్నయ్య గారి హరికృష్ణ రెడ్డి, సర్పంచ్ గంగని గళ్ళ మల్లయ్య అన్నారు. మంగళవారం మండలంలోని గుడికందుల గ్రామంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సందర్భంగా కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య విగ్రహానికి పూలమాల వేసి నివాళ్లు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్ర సాధన కోసం తొలి,మలి దశ ఉద్యమాలు చేసి తెలంగాణ సాదించుకున్నామన్నారు. రాష్ట్ర అభివృద్ధి కోసం నిరంతరం సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఆత్మ కమిటీ డైరెక్టర్ దూలం బైరా గౌడ్, గ్రామస్థులు పులి యాదయ్య పులి రాజు, గురువారెడ్డి, భైరగౌడ్, బైరా రెడ్డిబాలరాజ్, ఇశ్వర్, మల్లయ్య బీరయ్య కృష్ణ, రాములు,పెంటయ్య, భైరయ్య, ప్రశాంత్, తదితరులు పాల్గొన్నారు.

నామినేటెడ్ పదవుల్లో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్




ఎన్‌పీఆర్‌డీ జిల్లా ఉపాధ్యక్షులు


నవతెలంగాణ-చేగుంట

వికలాంగులకు నామినేటెడ్ పదవుల్లో ఐదు శాతం రిజర్వేషన్లు కల్పించాలని, ఎంపీ ఆర్డీ జిల్లా ఉపాధ్యక్షులు మాందాపూర్ గౌతమ్ డిమాండ్ చేశారు. చేగుంట మండలం మక్కరాజుపేట గ్రామంలో మంగళవారం వికలాంగుల కమిటీని ఏర్పాటు చేశారు. కమిటీల అధ్యక్షులు మాధవరెడ్డి, ఉపాధ్యక్షులు మీనా, కార్యదర్శిగా చిన్నమైన రాజు, కోశాధికారిగా మహమ్మద్ సుఫియా నదీమ్, సభ్యులు ఫకీర్, కిషన్ ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గౌతమ్ మాట్లాడుతూ వికలాంగులకు సామాజిక భద్రత, పెన్షన్ పెంపు, ప్రతి కుటుంబానికి అంత్యోదయ రేషన్ కార్డు, నామినేటెడ్ పదవుల్లో రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గృహలక్ష్మి పథకంలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలని, జీవో నెంబర్ 25ను మార్పులు చేయాలని ఆయన డిమాండ్ చేశారు. తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రతి సంక్షేమ పథకంలో వికలాంగులకు ఐదు శాతం రిజర్వేషన్లు అమలు చేయాలన్నారు. వికలాంగులు ఏ ఒక్క పథకం కూడా నోచుకోలేదని, ఎన్ని ప్రభుత్వాలు మారినా వికలాంగులను చిన్నచూపు చూస్తుందన్నారు. సమాజంలో అత్యంత వెనుకబడి. సామాజిక అణిచివేతకు వివక్షత అవమానాలకు గురవుతున్న వారిలో వికలాంగులు అధికంగా ఉన్నారని, ప్రభుత్వాలు కూడా అదే విధంగా వికలాంగులను చిన్నచూపు చూస్తున్నారని మండిపడ్డారు. వికలాంగుల సామాజిక భద్రత పెన్షన్ పెంపు జూలై 10వ తేదీన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు చంద్రం, తదితరులు పాల్గొన్నారు.

మెదక్‌లో ఎబివిపి ధర్నా



నవ తెలంగాణ-మెదక్ టౌన్ : రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మెదక్ జిల్లా ఆధ్వర్యంలో ఏబివిపి విద్యార్థులతో కలిసి కలెక్టరేట్ ముందు ధర్నా నిర్వహించారు. జిల్లా వ్యాప్తంగా ఉన్న అన్ని కళాశాలల విద్యార్థులు పాల్గొన్నాయి. అనంతరం ఎబివిపి నాయకులు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం విద్యారంగాన్ని గాలికి వదిలేసి స్వార్థ రాజకీయాల కోసం పబ్బం గడుపుతుందని అన్నారు. స్కాలర్షిప్ ఆదారంగా పేద విద్యార్థులు చదువుకుంటున్న రాష్ట్రంలో 5300 కోట్ల ఉపకార వేతనాలు పెండింగ్‌లో పెట్టి విద్యార్థులకు ఉన్నత చదువులకు దూరం చేస్తున్నారని వాపోయారు. ప్రభుత్వ మహిళా జూనియర్ కళాశాలలో విద్యార్థులకు వసతులు లేక చుట్టూ ముట్టు డ్రైనేజ్ లో కళాశాలను నిర్మించడం వల్ల విద్యార్థులకు దుర్వాసన వెదజల్లుతున్నాయని అన్నారు. ప్రహరీ గోడ లేకపోవడం వల్ల ఆకతాయిలు అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడుతున్నారన్నారు. ఈ కార్యక్రమంలో మెదక్ విబాగ్ కన్వీనర్ శ్రీనివాస్, మెదక్ జిల్లా కన్వీనర్ శశికాంత్, నగర కార్యదర్శి ఉదయ్, మెదక్ జిల్లా నాయకులు ప్రశాంత్, శివ, దుర్గాప్రసాద్, సంపత్, అక్షయ్, నరేష్, గణేష్, సందీప్ పాల్గొన్నారు.



దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్‌బండ్‌పై నిర్మించాలి






నవతెలంగాణ-చేర్యాల
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, తొలి అమరుడు దొడ్డి కొమురయ్య విగ్రహాన్ని ట్యాంక్ బండ్ పై ఏర్పాటు చేయాలని కేవైసీఎస్ నాయకులు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతిని పురస్కరించుకుని మంగళవారం చేర్యాల మండల కేంద్రంలోని అంగడి బజారు వద్ద ఆయన చిత్ర పటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దొడ్డి కొమురయ్య జయంతి, వర్ధంతి సభలను ప్రభుత్వమే అధికారికంగా నిర్వహించాలని డిమాండ్ చేశారు. కొమురయ్య స్ఫూర్తితో కురుమలు పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కేవైసీఎస్ రాష్ట్ర కార్యదర్శి మీస సత్యనారాయణ, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు అందె అశోక్, తెలుగు యువత రాష్ట్ర నాయకులు ఒగ్గు రాజు, పీఎస్ సీఎస్ డైరెక్టర్ బైకని కమలాకర్, సీపీఐ జిల్లా నాయకులు ఈరి భూమయ్య, కత్తుల భాస్కర్ రెడ్డి, సిద్దిరాం భద్రయ్య, ఎండీ. జహులామొద్దీన్, కనకయ్య, రాజు, మల్లయ్య,బాల్ రాజు తదితరులు పాల్గొన్నారు.

నవ తెలంగాణ-దుబ్బాక
తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట యోధుడు, భూమి,భుక్తి కోసం,జాతి విముక్తి కోసం పోరాడిన వీరుడు దొడ్డి కొమరయ్య అని మండల గొర్రెల కాపరుల సహకార సంఘం అధ్యక్షుడు గొల్ల రాజు యాదవ్ కొనియాడారు. దొడ్డి కొమరయ్య 77 వ వర్ధంతి సందర్భంగా మంగళవారం దుబ్బాక పురపాలిక కేంద్రంలో గొల్ల,కురుమ నాయకుల ఆధ్వర్యంలో కొమరయ్య చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కురుమ సంఘం రాష్ట్ర నాయకులు చిర్ర తిరుపతి, అఖిల భారత యాదవ మహాసభ సిద్దిపేట జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దినబోయిన శ్రీనివాస్ యాదవ్, బైకడి బాలరాజు, పర్శరాం, సల్కం బాలకిషన్, ఆకారం రాజు, బూరు పోచమల్లు, శ్రీనివాస్ యాదవ్, బూరు రమేష్ పలువురున్నారు.

నవతెలంగాణ-బెజ్జంకి
మండల కేంద్రంలోని స్థానిక గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద బీఎస్పీ అధ్వర్యంలో తెలంగాణ తొలి అమరుడు దొడ్డి కొంరయ్య వర్ధంతి దినోత్సవం మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ కరీంనగర్ జిల్లా కార్యవర్గ సభ్యులు పెద్దోల్ల శ్రీనివాస్ యాదవ్ ముఖ్య అతిథిగా హాజరై దొడ్డి కొంరయ్య చిత్రపటానికి పూలమాల వేసి నివాలర్పించారు.

నవతెలంగాణ-తొగుట
తెలంగాణ సాయుధ పోరాటంలో మొట్ట మొదటి గా గొడ్డలి ఎత్తి ఎదురు తిరిగిన వీరుడు దొడ్డి కొము రయ్య కురుమ సంఘం మండల అధ్యక్షుడు దేవునూరి పోచయ్య అభిప్రాయం వ్యక్తం చేశారు. మంగ ళవారం ఎల్లారెడ్డి పేట గ్రామంలో కురుమ సంఘం ఆధ్వర్యంలో దొడ్డి కొమురయ్య 77వ వర్ధంతి సంద ర్భంగా చిత్ర పఠానికి ఘన నివాళ్ళు అర్పించారు. కార్యక్రమంలో గ్రామ యూత్ కమిటీ అధ్యక్షుడు కనికి ప్రవీణ్,జిగిరి ఐలయ్య, దేవునురి అశోక్, శ్రీనివాస్,చెత్రి ఐలయ్య, పర్షరాము లు,బైతి శ్రీనివాస్,బైతి ప్రవీణ్, సాయి, అశోక్,కురు మ సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ప్రాంతీయ క్రీడా పాఠశాలలకు ఎంపికలు

నవతెలంగాణ హుస్నాబాద్ రూరల్
రాష్ట్ర క్రీడా ప్రాధికార సంస్థ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ప్రాంతీయ క్రీడా పాఠశాలల ఎంపికలు ఈ నెల 5, 6 తేదీలలో హుస్నాబాద్ మండల కేంద్రంలో నిర్వహిస్తున్నట్లు మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి మంగళవారం ఒక ప్రకటనలో తెలిపారు. 2023-24 విద్యా సంవత్సరంనకు గాను నాలుగు, ఐదు తరగతుల ప్రవేశాలకు ఎంపికలు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రవేశం కొరకు సెప్టెంబర్ 1 -2013 నుండి ఆగస్టు 31-2014 తేదీలలో జన్మించిన ఉండాలని, నాలుగవ తరగతికి 01-09-2012 నుండి 31-08-2013 ఐదవ తరగతి ప్రవేశం పొందుటకు అర్హులని చెప్పారు. జనన ధ్రువీకరణతో పాటు స్టడీ సర్టిఫికెట్ 12 ఫొటోలు వెంట తీసుకొని రావాలని అన్నారు. మండల స్థాయిలో ప్రతిభ కనబరిచిన వారిని సిద్దిపేట లో జరిగే జిల్లా స్థాయికి ఎంపిక చేస్తామన్నారు. వివరాలకు వ్యాయామ విద్య ఉపాధ్యాయులు ఆర్.శ్రీనివాస్ -9440339486, కె.సత్యనారాయణ రెడ్డి-9848369883 సంప్రదించాలన్నారు.

గుండెపోటుతో వ్యక్తి మృతి



నవతెలంగాణ-మర్కుక్
మండలంలోని చేబర్తి గ్రామానికి చెందిన వడ్ల రవి(38) ఆర్థిక ఇబ్బందులతో బాధ పడుతూ సోమవారం సాయంత్రం గుండె పోటుతో మృతి చెందాడు. మంగళవారం మర్కుక్ జెడ్పీటీసీ యెంబరి మంగమ్మ రామచంద్రం యాదవ్,వైస్ ఎంపీపీ మంద బాల్ రెడ్డి , సర్పంచ్ ఎర్రబాగు అశోక్, ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, రైతు బంధు సమితి కో ఆర్డినేటర్ జాలని బాలనర్సయ్య, అత్మ కమిటీ డైరెక్టర్ బబ్బూరి రాములు యౌడ్, బాధిత కుటుంబాన్ని పరామర్శించి రూ.10 వేల ఆర్థిక సహాయం అందజేశారు.

నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం



నవ తెలంగాణ - సిద్దిపేట
జూలూరి స్వరూప రమేష్ వివాహ వార్షికోత్సవ సందర్భంగా పట్టణ నిరాశ్రయుల ఆశ్రమంలో అన్నదానం, చీల రమేష్ పుట్టినరోజు సందర్భంగా వైశ్య భవనం గోశాలలో గోసేవ చేసినట్లు వాసవి క్లబ్ అధ్యక్షుడు చింత రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి చకిలం రవి, అల్లాడి వెంకటేశం, కాస్నగొట్టు నాగరాజు, జూలూరి సంతోష్ పాల్గొన్నారు.

రిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం



నవ తెలంగాణ-దుబ్బాక
పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం, దోమలను నివారిద్దామని కౌన్సిలర్ ఆస యాదగిరి అన్నారు. సోమవారం సాయంత్రం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 14 వ వార్డులో దోమల నివారణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వార్డు ప్రజలు తమ ఇళ్లలో వాడుకలో లేని వస్తువులు,పాత డబ్బాలు,టైర్లను మునిసిపాలిటీకి చెందిన చెత్త వాహనానికి అందించాలన్నారు.సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్త వహించాలని కోరారు.ఇంచార్జ్ శానిటరీ ఇన్ స్పెక్టర్ దిలీప్,జవాన్ అనిల్, ఎల్లారం చందు,పలువురున్నారు.

ఐఐఐటీ సాధించిన విద్యార్థికి అభినందనలు



నవ తెలంగాణ కొండపాక
జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల కొండపాకలో గత సంవత్సరం పదవ తరగతిలో 9. 7 జి పి ఏ సాధించి ఐ ఐ ఐ టి బాసరలో సెలెక్ట్ అయినందుకు పాఠశాల విద్యార్థి చింతల సంపత్ ను పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు శ్రీమతి రాజశ్రీ, విద్యా కమిటీ చైర్మన్ రాములు, ఉపాధ్యాయులు అభినందించారు. ఇదే స్ఫూర్తితో వచ్చే విద్యా సంవత్సరంలో 100 శాతం ఉత్తీర్ణతతో, ఎక్కువ ఐఐఐ టి సీట్లు, 10 జీపీఏ పాయింట్లు సాధించాలని విద్యార్థులకు సూచించారు. ఉపాధ్యాయులు హారతి, రామస్వామి, మహేందర్‌రెడ్డి, శ్రీనివాసు, కనకయ్య, జలజ, బాల మల్లయ్య, నిర్మల, బిక్షపతి పాల్గొన్నారు.

23వ వార్డులో ఆరోగ్య పరీక్షలు



నవ తెలంగాణ - సిద్దిపేట
మంత్రి హరీశ్ రావు ఆదేశాలమేరకు, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు సూచనతో 23వ వార్డు లో వార్డు ప్రజలకి ఉచిత బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ వైద్య పరీక్షలతో పాటు, అవసరమైన వారికి మందులు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వాణి, వార్డు మహిళా అధ్యక్షురాలు సత్యవ్వ, పద్మ ,భాగ్య, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

గాజులపల్లిలో పఠణోత్సవం విజయవంతం



నవ తెలంగాణ -దౌల్తాబాద్
మండలంలోని ప్రాథమిక పాఠశాల గాజులపల్లిలో విద్యార్థులకు బాల్యదశ నుంచే రాయడంతో పాటు చదవడం అలవాటు చేయాలని ఉద్దేశంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయడం జరిగిందని మండల విద్యాధికారి బండి నరసవ్వ మాట్లాడారు. విద్యార్థులకు చిన్నతనము లోనే చదవడం మీద ఆసక్తి పెంపొందించడం ద్వారా భవిష్యత్తులో వాళ్ళు పుస్తకాలు చదవడం పై శ్రద్ధ ఏకాగ్రతను పెంపొందించుకోవడానికి అవకాశం ఉంటుంది పుస్తక పఠనం అనేది ఒక మంచి అలవాటుగా మారుతుంది బాల్య దశలోనే ధారాళంగా చదవడానికి పుస్తక పఠన కార్యక్రమం ఉపయోగపడుతుంది. సామూహిక పఠనం చేయడం మూలంగా విద్యార్థులలో చదవడం ,రాయడం పట్ల భయం ఉన్నట్లయితే సామూహిక పఠనం చేయడం మూలంగా అవన్నీ దూరమవుతాయని ఆమె సూచించారు. ప్రతి పాఠశాల సమయసారనిలో ఒక పిరియడ్ పుస్తక పటనానికి కేటాయించాలని అన్ని పాఠశాలలో ఇది అమలుపరచాలని సూచించింది. విద్యార్థుల్లో ఉన్న నైపుణ్యాలను గుర్తించి వెలికి తీయడమే ఉపాధ్యాయుని యొక్క బాధ్యతని సూచించడం జరిగింది.స్థానిక ప్రాథమిక పాఠశాల ప్రధానోపాధ్యాయులు పుల్లూరు త్యాగరాజు మాట్లాడుతూ ప్రతిరోజు పుస్తక పఠనం ఒక పిరియడ్ గా కేటాయించి అమలుపరచడం అనేది చాలా విద్యార్థులకు ఉపయోగపడుతుందని విద్యార్థుల్లో చదవాలని భావన పెంపొందుతుందని ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థులకు భాషా నైపుణ్యం అభివృద్ధి చెందుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు అనిల్ రెడ్డి నవీన్ రెడ్డి రాజసింహ సీఆర్పీలు రాజు పాల్గొన్నారు.

మనోజ్‌పై దాడి చెసిన దుండగులను శిక్షించాలి



నవ తెలంగాణ -గజ్వేల్
టిప్పర్ డ్రైవింగ్ చెసుకుంటూ జీవిస్తున్న కొడకండ్ల మనోజ్ కుమార్‌పై దాడి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని దళిత బహుజన ఫ్రంట్ జాతీయ కార్యదర్శి పి.శంకర్ డిమాండ్ చేశారు. మంగళవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ దాడికి గురైన బాధితుడు మనోజ్ ను డిబిఎఫ్ బృందం కలిసి దాడి వివరాలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా శంకర్ మాట్లాడుతూ టిప్పర్ పై డ్రైవింగ్ కు పిలిచి పంకర్చర్ అయిందనే సాకుతోమనోజ్ టిప్పర్ యాజమాని కుటుంబం,ఇతరులు కులం పేరుతో దూషించి దాడి చెశారన్నారు.బాధితుడు పిర్యాదు మేరకు సిద్దిపేట పోలీసు లు ఎస్సీ ఎస్టీ అత్యాచార నిరోధక చట్టం కింద కేసు నమోదు చేసినప్పటికీ నిందితులను అరెస్టు చెయలెదన్నారు. 41 సిఆర్పి పేరుతో నిందితులకు స్టేషను బెయిల్ ఇస్తూ ఎస్సీ ఎస్టీ ల రక్షణ కు వున్న ప్రత్యేక పిఒఎ చట్టాన్ని ఉల్లంఘిస్తున్నారన్నారు. బాధితుడికి చెసిన పనికి 53 వెల వేతనాన్ని చెల్లించక పొవడంతో బాధితుడి కుటుంబం అర్ధకాలితో అలమటిస్తుందన్నారు.బాధితుడి పరిస్థితి కి చలించిన శంకర్ తన వెయ్యి రూపాయల ఆర్థిక సహాయం అందించారు.బాధిత కుటుంబానికి చట్ట ప్రకారం తక్షణ సహయం, నష్టపరిహారం అందించాలన్నారు. బాధితుడి బార్య కు ఆశ వర్కర్ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో డిబిఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి బ్యాగరి వేణు పాల్గొన్నారు.

దేశ్ పాండే ఆధ్వర్యంలో ర్యాలీ



నవతెలంగాణ-నంగునూరు
గట్లమల్యాల ఉన్నత పాఠశాలలో దేశ్ పాండే ఫౌండేషన్ ఆధ్వర్యంలో మంగళవారం ఎస్ఐవి-స్కిల్ ఇన్ విలేజ్ అనే అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఉన్నత పాఠశాల హెచ్ఎం అశోక్, దేష్ పాండే ఫౌండేషన్ సిద్దిపేట క్లస్టర్ ట్రైనర్ మాచర్ల లావణ్య, సాహితీ మాట్లాడుతూ విద్యార్థులలో సృజనాత్మకత, ఆంగ్ల భాష పైన అవగాహన, సులభతరంగా ఆంగ్ల భాషను నేర్చుకోవడం వంటి వాటిపైన ప్రత్యేక శిక్షణ ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇలాంటి మంచి కార్యక్రమాన్ని ప్రతి విద్యార్థి సద్వినియోగం చేసుకోవాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిప్పని రమేష్, వైస్ ఎంపీపీ రేణుక,రాజగోపాల్ పేట యస్ఐవి టీచర్ గంధమల్ల యాదగిరి , గట్లమల్యాల యస్ఐవి టీచర్ గోజిగాల భాను ప్రసాద్ పాల్గొన్నారు.

వృద్ధులకు పండ్లు పంపిణీ

నవతెలంగాణ కొండపాక
ఆషాడ మాసం పురస్కరించుకొని కుకునూరుపల్లి ఆర్యవైశ్య సంఘం, కొండపాక మండల వాసవి క్లబ్ ఆధ్వర్యంలో కొండపాక ఆనంద నిలయంలోని వృద్ధులకు పండ్లు, బిస్కెట్లను మంగళవారం పంపిణీ చేశారు. అలాగే గోశాలలో ఆవులకు కూరగాయలు పెట్టారు. కార్యక్రమంలో మహిళా విభాగం అధ్యక్షురాలు స్రవంతి, కోశాధికారి రమ్య, కుకునూరుపల్లి ఆర్యవైశ్య సంఘం అధ్యక్షులు గంగిశెట్టి శ్రీనివాస్, కొండపాక మండల వాసవి క్లబ్ అధ్యక్షులు కొమురవెల్లి సంతోష్, కార్యదర్శి ఉప్పల రాజు, కోశాధికారి నంగునూరు నాగరాజు పాల్గొన్నారు.

చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే చర్యలు



నవ తెలంగాణ- గజ్వేల్
చట్ట వ్యతిరేక చర్యలకు పాల్పడితే ఎంతటి వారినైనా ప్రభుత్వం వదలదని రాష్ట్ర ఎంపీటీసీల సంఘం వర్కింగ్ ప్రెసిడెంట్ దేవి రవీందర్ అన్నారు. మంగళవారం స్థానిక విలేకరులతో మాట్లాడుతూ శివాజీ విగ్రహం దగ్గర జరిగిన సంఘటన దురదృష్టమని అన్నారు. మంత్రి తన్నీరు హరీష్ రావు వెంటనే స్పందించి శివాజీ విగ్రహం వద్ద జరిగిన సంఘటనపై విచారణ చేపట్టి బాధ్యులపై కఠినమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించినట్లు చెప్పారు. ప్రజలు సమన్వయంతో ఉండి శాంతి భద్రతలకు సహకరిద్దామని కోరారు.

పేద విద్యార్థులకు స్కూల్ బ్యాగుల అందజేత



నవ తెలంగాణ-దుబ్బాక
దుబ్బాక పురపాలిక పరిధిలోని ధర్మాజీపేట వార్డు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన సుమారు 80 మంది పేద విద్యార్థులకు సిద్దిపేట స్వాతి బుక్ డిపో యజమాని చకిలం అశోక్ సహకారంతో స్కూల్ బ్యాగులను అందజేసినట్లు ప్రధానోపాధ్యాయుడు ఏ.నాగభూషణం తెలిపారు. స్కూల్ బ్యాగులతో పాటు ఎగ్జామ్ ప్యాడ్ లను అందజేశారన్నారు. ఇదే స్కూల్‌లో జూనియర్ అసిస్టెంట్ గా పనిచేస్తున్న చీకోటి చంద్రశేఖర్ ప్రోత్సాహంతో సిద్దిపేటకు చెందిన స్వాతి డిపో యజమాని అశోక్ ప్రత్యేక సహకారం అందించారన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం,సిఆర్ పి నవీన్ ఉన్నారు.

డంపింగ్‌షెడ్, స్మశానవాటిక తొలగించడం సరికాదు



నవతెలంగాణ-తొగుట
గ్రామానికి సంబంధించిన డంపింగ్ షెడ్, స్మశానవాటిక ఇరిగేషన్ అధికారులు తొలగించడం సరి కాదని గ్రామస్తులు ఆరోపించారు. మంగళవారం మండలంలోని తుక్కా పూర్ గ్రామానికి సమీపంలో గత సంవత్సరం డంపింగ్ షెడ్, స్మశాన వాటిక నిర్మించామని తెలిపారు. సోమవారం రాత్రి ఇరి గేషన్ అధికారులు గ్రామానికి, సర్పంచ్ కు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా వాటిని తొలగించారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇందుకు నిరసనగా మల్ల న్నసాగర్ అదనపు టీఎంసీ కోసం ఓపెన్ కెనాల్, వివిధ పనులను అడ్డుకొని,అదే ప్రాంతంలో వంటా వార్పు నిర్వహించారు. అనంతరం తొగుట పోలీసు స్టేషన్ లో ఇరిగేషన్ అధికారులు, మేఘ కంపెనీ కుమ్మకై వాటిని తొలగించారని ఫిర్యాదు చేశారు. మా గ్రామానికి చెందిన వాటిని తొలగించి గ్రామ ప్రజలను అవమాన పరిచారని, మా హక్కులకు భంగం కలిగించారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కార్యక్రమంలో గ్రామ పాలక వర్గం,ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ప్రమాదవశాత్తు తాపీ మెస్త్రి మృతి



నవతెలంగాణ వర్గల్
తాపీ మేస్త్రి ప్రమాదవశాత్తు మరణించిన సంఘటన మండలంలోని తునికి మక్త గ్రామంలో జరిగింది. పోలీసులు, మృతుడి కుటుంబసభ్యులు తెలిపిన వివరాల ప్రకారం. తునికి మక్త గ్రామానికి చెందిన సత్తయ్య(45) తాపీ మెస్త్రి పని చేస్తూ జీవనం సాగిస్తున్నారు. సోమవారం సత్తయ్య ఇంట్లో పండగ జరిగినది. సోమవారం రోజు సాయంత్రం బయటకు వెళ్తున్నని చెప్పి వెళ్ళి పోయాడు. రాత్రి కావస్తున్నా ఇంటికి రాకపోవడంతో గ్రామంలో వేతకగా మీనాజీపేట్, తునికి మక్త గ్రామానికి మధ్యలో ఉన్న మట్టి రోడ్డులో మృతిచెంది ఉన్నాడు. సత్తయ్య మృతదేహాన్ని చూసిన కుటుంబీకుల మృతదేహాన్ని ఇంటికి తీసుకెళ్ళి ఉదయం పోలీసులకు సమాచారం అందజేశారు. సత్తయ్య మద్యం తాగి రోడ్డు పై ప్రమాదవశాత్తు మరణించడాని వారి కుటుంబసభ్యులు తెలిపారు. మృతుడి భార్య మైసమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

డాక్టర్లకు సన్మానం



నవ తెలంగాణ - సిద్దిపేట
అలయన్స్ జిల్లా గవర్నర్ సోమ వనజ ఆధ్వర్యంలో డాక్టర్స్ డే ను పురస్కరించుకుని పట్టణంలోని సరస్వతి శిశు మందిర్ లో మంగళవారం డాక్టర్లను ఘనంగా సన్మానించారు. డాక్టర్లు జూలూరు కాశీనాథ్, ఇల్లందల శ్రీనివాస్, చొల్లెటి సుధీర్ కుమార్, ఆదిత్య , తాటికొండ అనిల్ కుమార్ లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సరస్వతి శిశు మందిర్ ప్రధాన ఆచార్య నరేష్, మిత్ర క్లబ్ అధ్యక్షులు గందె ఈశ్వర్ చరణ్, ఇంటర్నేషనల్ కమిటీ చైర్మన్లు ఆత్మ రాములు, పెద్ది వైకుంఠం, పాస్ట్ గవర్నర్లు అంతయ్య, రాజేశ్వర్ రెడ్డి, వైస్ గవర్నర్లు బాలచంద్రంగారు, శివకుమార్, జిల్లాలలోని క్యాబినెట్ ఆఫీసర్లు, క్లబ్ ఆఫీసర్లు, సభ్యులు పాల్గొన్నారు.

తెలంగాణ వైస్‌ఛాన్స్‌లర్‌కు అరుదైన గుర్తింపు



నవతెలంగాణ ములుగు
శ్రీకొండా లక్ష్మణ్ తెలంగాణ రాష్ట్ర ఉద్యాన విశ్వవిద్యాలయం ఉపకులపతి శ్రీమతి డాక్టర్ బి. నీరజ ప్రభాకర్ ఆంధ్ర ప్రదేశ్‌లోని పెదవేగిలో గల భారతీయ ఆయిల్ పామ్ పరిశోధన సంస్థ రీసెర్చ్ అడ్వైజరీ కమిటీకి చైర్మన్‌గా ఎంపికయ్యారు. ఈ మేరకు భారతీయ వ్యవసాయ పరిశోధన మండలి ఉద్యాన విజ్ఞాన డివిజన్ ఉత్తర్వులు జారీ చేసింది. భవిష్యత్తులో భారత దేశంలో ఆయిల్ పామ్ పంట పరిశోధనకు సంబంధించి కావలసిన సలహాలు, సూచనలు డాక్టర్ నీరజ ప్రభాకర్ ఆధ్వర్యంలో జరగనున్నాయి. దేశంలోనే నూనె గింజల కొరత తగ్గించేందుకు తెలంగాణ ప్రభుత్వం తనదైన శైలిలో ఆయిల్ పామ్ సాగుకు భారీ ప్రణాళికలు రచించింది. ఈ మేరకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందిస్తున్నది. వచ్చే నాలుగు సంవత్సరాల్లో 20 లక్షల ఎకరాల్లో ఆయిల్ పామ్ సాగుకు తెలంగాణ ప్రభుత్వం సిద్ధమైనది. భారీ ఎత్తున సాగుకు సమాయత్తమౌతున్న నేపథ్యంలో రైతులకు ఆయిల్ పామ్ సాగు లాభసాటిగా ఉండేందుకు అలాగే నాణ్యమైన అధిక ఆయిల్ పామ్ గెలలు సాధించేందుకుగాను అవసరమైన పరిశోధన, తదితర సాంకేతిక అంశాల పైన చర్చించే కమిటీకి డాక్టర్ నీరజ ప్రభాకర్ చైర్మన్ గా వ్యవహరించనున్నారు. వచ్చే మూడు సంవత్సరాల్లో ఈ చైర్మన్ గా కొనసాగనున్నారు.

లాభసాటి పంటగా ఆయిల్ పామ్ సాగు

తెలంగాణ రాష్ట్రం ఆయిల్ పాం సాగుకు అనుకూలమైన వాతావరణం కలిగి ఉన్నదని ఉద్యాన వర్సిటీ వైస్ ఛాన్సలర్ డాక్టర్ నీరజ ప్రభాకర్ తెలిపారు. గెలల దిగుబడి, నూనె రికవరీ ఇతర రాష్ట్రాలతో పోల్చినప్పుడు మెరుగ్గా ఉంది. ప్రస్తుతం ప్రాజెక్టుల వల్ల పెరిగిన సాగునీటి అందుబాటుతో రాష్ట్రంలో ఆయిల్ పామ్ సాగుకు రైతులు మొగ్గుచుపాల్సిన అవసరం ఉన్నది. భవిష్యత్తులో ఆయిల్ పామ్ పంట చిరునామా చిరునామాగా తెలంగాణ ఎదగనున్నదన్నారు.

ఆటో డ్రైవర్ కూతురుకు ట్రిబుల్‌ఐటీలో చోటు



నవతెలంగాణ దుబ్బాక రూరల్
ఆటో డ్రైవర్ కూతురుకి బాసర ట్రిబుల్ ఐటీలో చోటు దక్కింది. దుబ్బాక మండలం గంభీర్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని జంగా ప్రణతి ఇటీవల 10వ తరగతి మంచి ఉత్తీర్ణత పొందింది. తాజాగా ఆ విద్యార్థిని బాసర త్రిబుల్ ఐటీలో రాష్ట్రస్థాయిలో ర్యాంకు సాధించి సీటు దక్కించుకుంది. పేద ముదిరాజు కుటుంబానికి చెందిన జంగా కిషన్ ఆటో నడుపుతూ, తల్లి బీడిలు చేస్తూ వారి కూతురు ప్రణతిని చదివించారు. బాసర ట్రిపుల్ ఐటీలో చోటు లభించడం పట్ల గంభీర్పూర్ గ్రామస్తులు హర్షం వ్యక్తం చేశారు. మండల పరిధిలోని గంభీర్పూర్ గ్రామానికి నిరుపేద విద్యార్థిని ప్రణతి ట్రిపుల్ ఐటీ లో సీటు పొందడం పట్ల మంగళవారం గంభీర్పూర్ గ్రామ సర్పంచ్ కారికే భాస్కర్, ఉప సర్పంచ్ బాలయ్య, జడ్పీటిసి కడతాల రవీందర్ రెడ్డి,ఎంపీపీ కొత్త పుష్పలత కిషన్ రెడ్డి, మాజీ వైస్ ఎంపీపీ బాణాల శ్రీనివాస్, మాజీ సర్పంచ్ చేపూరి పరుశరాములు గౌడ్, బాణాల సునంద, హెచ్ఎం సుధాకర్, ఉపాధ్యాయ బృందం, ఎస్ఎంసి చైర్మన్ చింతు లింగం విద్యార్థినికి శుభాకాంక్షలు తెలిపి అభినందించారు. ప్రణతి ఉన్నత చదువులు చదివి ఉద్యోగం సాధించాలని ఆకాంక్షించారు.

ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిబిరాన్ని వినియోగించుకోవాలి



నవతెలంగాణ-దుబ్బాక
ఈ నెల 4 నుండి 13 వరకు నిర్వహిస్తున్న ఉచిత డ్రైవింగ్ లైసెన్స్ శిబిరాన్ని దుబ్బాక నియోజకవర్గ పరిధిలోని 18 ఏళ్ల పైబడిన యువతి యువకులు వినియోగించుకోవాలని ఎంపీపీ కొత్త పుష్పలత కోరారు.మెదక్ ఎంపీ కొత్త ప్రభాకర్ రెడ్డి తన సొంత ఖర్చులతో నియోజకవర్గ యువతకు ఉచిత డ్రైవింగ్ లైసెన్సులను ఇప్పిచ్చేందుకు సంకల్పించాడన్నారు. దుబ్బాక పురపాలిక కేంద్రంలోని ఎంపీ ప్రభాకర్ రెడ్డి క్యాంపు కార్యాలయంలో శిబిరానికి సంబంధించిన ఏర్పాట్లు, ప్రక్రియను మంగళవారం పరిశీలించారు. ఉచిత డ్రైవింగ్ లైసెన్సుల శిబిరానికి అనూహ్య స్పందన వస్తుందని, భారీ సంఖ్యలో యువత దరఖాస్తు చేసుకుంటున్నారని తెలిపారు. మొదటి రోజే 1823 దరఖాస్తులను స్వీకరించడం జరిగిందన్నారు. పిఏసీఎస్ చైర్మన్ శేర్ల కైలాష్,ేంకులకుంట మల్లన్న దేవస్థానం చైర్మన్ రొట్టె రమేష్,చిన్న నిజాంపేట సర్పంచ్ శేర్ల రచన,బిఆర్ఎస్ దుబ్బాక మండలాధ్యక్షుడు బాణాల శ్రీనివాస్,నాయకులు కొత్త కిషన్ రెడ్డి,చింతల కృష్ణ,చందు రెడ్డి,బిఆర్ఎస్వి నియోజకవర్గ ఇన్చార్జి పాపని సురేష్ గౌడ్,చరణ్ తేజ,పలువురున్నారు.

కోనాపూర్ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల డ్రా వాయిదా



నవ తెలంగాణ దౌల్తాబాద్
మండల పరిధిలోని కోనాపూర్ గ్రామంలో డబుల్ బెడ్ రూం ఇండ్లను లబ్ధిదారులకు కేటాయించడానికి రెవెన్యూ అధికారులు మంగళవారం సర్పంచ్ పంచమి స్వామి ఆధ్వర్యంలో డ్రా నిర్వహించారు. గ్రామంలోని కొందరు గ్రామస్తులు డ్రా తీయడానికి అభ్యంతరం తెలపడంతో వాయిదా వేస్తున్నట్లు రెవెన్యూ ఇన్స్పెక్టర్ మధుసూదన్ తెలిపారు. కార్యక్రమంలో సర్పంచి పంచమి స్వామి ఉప సర్పంచ్ రాజీ రెడ్డి,మాజీ సర్పంచ్ సూరంపల్లి బాలవ్వ, వార్డు సభ్యులు శ్రీకాంత్,రాజవ్వ ,బాల స్వామి,కో ఆప్షన్ సభ్యులు స్వామి, గణేశ్, చిట్యాల స్వామి తదితరులు పాల్గొన్నారు.

అన్ని వర్గాల ప్రజలు సంయమనం పాటించాలి

జిల్లా కలెక్టర్ ప్రశాంతి జీవన్ పాటిల్



నవ తెలంగాణ- గజ్వేల్
అన్ని వర్గాల ప్రజలు సంయమనం పాటించి జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలవకుండా జిల్లా అధికార యంత్రాంగానికి సహకరించాలని జిల్లా కలెక్టర్ ప్రశాంత్ జీవన్ పాటిల్ కోరారు. సోమవారం గజ్వేల్ పట్టణంలో జరిగిన సంఘటనపై ఆ ప్రాంతంలో ఉన్న అన్ని వర్గాలవారు విజ్ఞతతో ఆలోచించి ఎలాంటి పుకార్లు, ఫేక్ న్యూస్ లను నమ్మవద్దన్నారు. ఏదైనా ఆందోళన కలిగితే పోలీసులను సంప్రదించాలన్నారు. ఎవరి చేతిలోకి చట్టాలను తీసుకోవద్దన్నారు. జిల్లాలో శాంతిభద్రతలకు విఘాతం కలుగకుండా నడుచుకోవాలని కోరారు.

ఉచిత విద్య కోసం ఎంతో కృషి



నవతెలంగాణ-తొగుట
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఉచిత విద్య కోసం ఎంతో కృషి చేస్తుందని ఎస్ఎంసి చైర్మన్ జంగిటి బిక్షపతి అన్నారు. మంగళవారం మండలంలోని రాంపూర్ ప్రాథమిక పాఠశాల లో తెలంగాణ ప్రభుత్వం విద్యార్థులకు అందిస్తున్న ఏకరూప దుస్తులను విద్యార్థులకు పాఠశాల ప్రధానోపా ధ్యాయులతో కలిసి పంపిణీ చేశారు. కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం తదితరులు ఉన్నారు.

తోటపల్లి పాఠశాలకు రూ.25 వేల విరాళం



నవతెలంగాణ-బెజ్జంకి
మండల పరిధిలోని తోటపల్లి ప్రభుత్వోన్నత పాఠశాల విద్యార్థులు పదిలో నూరు శాతం ఉత్తీర్ణత సాధించడంతో ప్రభుత్వం రూ.25 వేలు పారితోషికం అందజేసినట్టు సర్పంచ్ బోయినిపల్లి నర్సింగరావు తెలిపారు. మంగళవారం పాఠశాలలో మౌలిక వసతులకు పారితోషికం నగదును వినియోగించి సామగ్రిని అందజేశారు. అనంతరం గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాల్లో గర్భిణీలకు పౌష్టికాహారాన్ని పంపిణీ చేశారు. ఈ ప్రభుత్వోన్నత పాఠశాల బోధన సిబ్బంది, అంగన్వాడీ ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

నేడు డయల్ యువర్ డీఎం



నవతెలంగాణ-ప్రజ్ఞాపూర్
ప్రజల సమస్యలు తెలుసుకునేందుకు ఈ నెల 5వ తేదీన డయల్ యువర్ డిఎం కార్యక్రమం నిర్వహిస్తున్నామని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ఆర్టీసీ డిపో మేనేజర్ బి సురేఖ అన్నారు. గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పరిధిలో ఆర్టీసీ నుంచి అవసరమైన సేవలు ప్రయాణికుల సమస్యలు, సలహాలు స్వీకరించేందుకు సహాయపడుతుందన్నారు. బుధవారం ఉదయం 10 గంటల నుండి 11 గంటల వరకు 9959226270 నంబరులో సమస్యలు తెలపాలని సూచించారు.

ప్రజల చెంతకు ప్రభుత్వ వైద్య సేవలు



నవతెలంగాణ-బెజ్జంకి
తోటపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఎఎన్ఎం రాధ అధ్వర్యంలో మంగళవారం గాగీల్లపూర్ గ్రామ పంచాయతీ కార్యలయం వద్ద గ్రామస్తులకు ఉచిత రక్తపోటు, మధుమేహం వైద్య పరీక్షలు నిర్వహించారు. ప్రభుత్వ వైద్య సేవలను ప్రత్యేక శ్రద్ధ వసించి గ్రామస్తుల చెంతకు తీసుకురావడం అనందనీయమని ఎఎన్ఎం రాధను సర్పంచ్ అన్నాడీ సత్యనారాయణ రెడ్డి అన్నారు. ప్రభుత్వ వైద్య సేవలను గ్రామస్తులు సద్వినియోగం చేసుకోవాలని సర్పంచ్ సత్యనారాయణ రెడ్డి సూచించారు. ఎంపీటీసీ కొమిరే మల్లేశం,ఆశా కార్యకర్తలు పద్మ, తృతియా వర్ణ పాల్గొన్నారు.

ప్రజలు శాంతియుతంగా ఉండాలి

మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి



నవతెలంగాణ- గజ్వేల్
గజ్వేల్ ప్రజ్ఞాపూర్ ప్రజలు శాంతియుతంగా ఉండాలని గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ చైర్మన్ నేతి చిన్న రాజమౌళి, బి ఆర్ ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నవాజ్ మీరా అన్నారు. మంగళవారం మున్సిపల్ చైర్మన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ ప్రజలంతా మతసామరస్యంతో ఉండాలని కోరారు. కులమతాలకతీతంగా సోదర భావంతో గజ్వేల్ ప్రజ్ఞాపూర్ మున్సిపల్ ప్రజలు ముందుకు సాగాలని చెప్పారు. అనుకోకుండా జరిగిన సంఘటనపై పోలీసులు చట్టం ప్రకారం చర్యలు తీసుకుంటారని తెలిపారు. ప్రజలు శాంతియుతంగా ఉండేందుకు అందరూ సహకరించాలన్నారు.

సౌకర్యాలు లేని పాఠశాలను సీజ్ చేయండి



నవ తెలంగాణ - సిద్దిపేట
సరైన సౌకర్యాలు లేకుండా, పాఠశాల నడిపిస్తున్న రావుస్ ప్రైమరీ పాఠశాలను సీజ్ చేయాలని పిడిఎస్‌యు జిల్లా ప్రధాన కార్యదర్శి విద్యానాథ్ విద్యాశాఖ అధికారులను కోరారు. విద్యాశాఖ ఏడికి వినతి పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ కేంద్రం బురుజు వద్ద ఉన్న రావు స్ ప్రైమరీ పాఠశాల కమర్షియల్ బ్లాకులో నడుపుతున్నారని, ఫైర్ సిలిండర్స్ ని ఫ్లోర్లలో ఏర్పాటు చేయలేదని, పార్కింగ్ స్పేస్ కూడా లేకుండా పూర్తిస్థాయిగా రద్దీ ఉన్న ప్రాంతంలో ఈ పాఠశాల ఉందని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా కమిటీ నాయకులు బీ. ప్రణయ్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

గజ్వేల్ సంఘటన విచారకరం



నవ తెలంగాణ- గజ్వేల్
గజ్వేల్ పట్టణంలో సోమవారం రాత్రి గజ్వేల్ పట్టణంలో శివాజీ విగ్రహం దగ్గర గుర్తు తెలియని వ్యక్తి మద్యం మత్తులో చేసిన చర్య విచారకరమని బీఎస్పీ పార్టీ నాయకులు కరుణాకర్ అన్నారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ ఈ ఘటన విషయంలో సంయమనం పాటించాలని కోరారు.



పోగొట్టుకున్న రెండు ఫోన్‌ల రికవరీ..

నవతెలంగాణ-సంగారెడ్డి

సంగారెడ్డి జిల్లా తాళ్ళపల్లికి చెందిన నయీం గౌరీ, లింగంపల్లి వాస్తవ్యుడు శ్రీకేశవ్ గత నెలలో తమ సెల్‌ఫోన్‌లను పోగొట్టుకున్నారు. వారికి సీఈఐఆర్ (సెంట్రల్ ఎక్విప్‌మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) గురించి అవగాహన ఉండడంతో.. మీ సేవాలో మొబైల్ లాస్ట్ అప్లికేషన్ చేసి, పోలీస్ స్టేషన్‌లో ధరఖాస్తు చేశారు. సిఈఐఆర్ అప్లికేషన్ సహకారంతో పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను కేవలం 15 రోజుల వ్యవధిలోనే రికవరీ చేసి, ఎస్పీ చేతులమీదుగా అందించారు. కాబట్టి జిల్లా ప్రజలు ప్రతి ఒక్కరూ సిఈఐఆర్ అప్లికేషన్ గురించి అవగాహన కలిగి ఉండి, ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకోవాలని ఎస్పీ సూచించారు.

పేదలను ప్రశాంతంగా అంత్యక్రియలైనా చేసుకోనివ్వరా?



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

పేదవాడు చనిపోతే ప్రశాంతంగా అంత్యక్రియలు కూడా చేసుకోనివ్వరా? అని బొల్లారం బీజేపీ పార్టీ అధ్యక్షుడు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి మున్సిపల్ కమిషనర్‌పై ధ్వజమెత్తారు. స్థానికంగా గల స్మశానవాటికను మంగళవారం కృష్ణారెడ్డి సందర్శించారు. ఆక్కడ నెలకొన్న అపరిశుభ్రమైన వాతావరణాన్ని చూసి అవాక్కయ్యారు. కోట్లాది రూపాయలు పన్నుల రూపేణ వసూలు చేస్తూ మున్సిపల్ అభివృద్ధికి పాటు పడకుండా స్వలాభానికి వాడుకుంటున్నారని ఆరోపించారు. స్మశాన వాటికలో వెంటనే మౌళిక సదుపాయాల కల్పించాలని డిమాండ్ చేశారు. లేని పక్షంలో పెద్ద ఎత్తున మున్సిపల్ కార్యాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

మహనీయులకు యువత ఘన నివాళ్లు



నవతెలంగాణ-ఐడిఏబొల్లారం

మన్యం వీరుడు అల్లూరి సీతారామరాజు జయంతి, స్వామి వివేకానంద వర్ధంతి దినోత్సవాలను బొల్లారం మున్సిపాల్టీ పరిధిలో మంగళవారం స్థానిక బీఆర్ఎస్ యువత నాయకులు వి.ప్రవీణ్‌రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మహనీయుల చిత్రపటాలకు ప్రవీణ్ రెడ్డి పూలమాలలు వేసి యువకులతో కలిసి నివాళులర్పించారు. అనంతరం ప్రవీణ్ రెడ్డి మాట్లాడుతూ... జాతిని జాగృతం చేసిన గొప్ప నాయకుల్లో అల్లూరి సీతారామరాజు, స్వామి వివేకానంద చిరస్మరణీయులు అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ యువత నాయకులు రవితేజ, శ్యామ్, ఆంజనేయులు, చారీ, అంజి రావు, చందు, రవి, బాలు, తదితరులు పాల్గొన్నారు.

కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని సందర్శించిన ఎంఈఓ



నవతెలంగాణ-కొండాపూర్

మండల విద్యాధికారి భీమ్‌సింగ్‌తో పాటు సిఆర్‌పిఏ ఆనందం కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయాన్ని మంగళవారం సందర్శించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. ఉపాధ్యాయులు, విద్యార్థులు, సరైన సమయానికి హాజరవుతున్నారన్నారు. ఇంటర్ విద్యార్థులకు ప్రతిరోజు ప్రణాళిక ప్రకారం చదివి మంచి ఫలితాలు తీసుకురావాలన్నారు. అనంతరం ఆహార పదార్థాలను పరిశీలించి మెనూ ప్రకారం భోజనం విద్యార్థులకు పెట్టాలన్నారు. ఆ తర్వాత యూనిఫాం, టెస్ట్ బుక్‌ల విషయాలు అడిగి తెలుసుకున్నారు.

నేడు గిరిజనులకు పోడు భూముల పట్టాల పంపిణీ

నవతెలంగాణ-వట్‌పల్లి

మండలంలోని అర్హులైన గిరిజనులకు పోడు భూముల పట్టాలను నేడు(గురువారం) పంపిణీ చేయనున్నట్టు డిప్యూటీ తహసీల్దార్ షంబిరెడ్డి తెలిపారు. మంచిర్యాల తాండా, లక్యా నాయక్ తాండా, మేడికుందతాండా, లక్ష్మీదేవితాండా, అంబోజి బొగుడ తాండాలకు మొత్తంగా 145 మంది గిరిజనులకు 50 ఎకరాల పోడు భూముల పట్టాలను జహీరాబాద్ పట్టణంలో మంత్రి చేతుల మీదుగా అందజేస్తారన్నారు.

నేడు కంది, మినుమ విత్తనాల పంపిణీ

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని కంకోలు రైతు వేదికలో కంది మరియు మినుము విత్తనాలు అందుబాటులో ఉన్నాయని.. వాటిని నేడు(బుధవారం) పంపిణీ చేయనున్నట్టు మండల వ్యవసాయ అధికారి శివకుమార్, వ్యవసాయ విస్తీర్ణ అధికారి లావణ్య తెలిపారు. విత్తనాలు అవసరమైన రైతులు ఆధార్ కార్డు, పట్టాదారు పాసు పుస్తకము, బ్యాంక్ అకౌంట్ జిరాక్స్ తీసుకురావాలన్నారు.

ఈనెల 13న పటాన్‌చెరులో బోనాల పండుగ

నవతెలంగాణ-పటాన్ చెరు

ఆషాడ మాసంలో నిర్వహించే బోనాలను పటాన్‌చెరు పట్టణంలో ఈనెల 13వ తేదీ గురువారం నిర్వహించేందుకు పట్టణ పుర ప్రముఖుల సమావేశంలో నిర్ణయించినట్లు పటాన్‌చెరు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. బోనాల పండుగ ఏర్పాట్లపై మంగళవారం ఉదయం పటాన్‌చెరు పట్టణంలోని శ్రీ కోదండ సీతారామస్వామి దేవాలయంలో స్థానిక కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ అధ్యక్షతన పట్టణ పుర ప్రముఖుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ. గత రెండేండ్లుగా ఆదివారం, సోమవారం నిర్వహిస్తున్న పండుగను పట్టణ ప్రజల విజ్ఞప్తి మేరకు ఒకే రోజున నిర్వహించాలని నిర్ణయించినట్లు ఎమ్మెల్యే తెలిపారు. 13వ తేదీన నిర్వహించనున్న బోనాల పండుగ సందర్భంగా ప్రభుత్వం



తరఫున అన్ని దేవాలయాల వద్ద పూర్తిస్థాయిలో ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో పటాన్చెరు వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ విజయ్ కుమార్, మాజీ జెడ్పీటీసీ జైపాల్, మాజీ కార్పొరేటర్లు శంకర్ యాదవ్, సపానా దేవ్, గూడెం మధుసూదన్ రెడ్డి, బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షులు అఫ్జల్, పట్టణ పుర ప్రముఖులు పాల్గొన్నారు.

జిన్నారం ఉర్సు ఉత్సవాలకు విరాళాలు అందజేత





నవతెలంగాణ-జిన్నారం

మండల కేంద్రమైన జిన్నారంలో రేపటి నుంచి ప్రారంభం కానున్న జిన్నారం హజారత్ గరీబ్ షా వలీ దర్గా ఉత్సవాలకు బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నీలం మధు ముదిరాజ్ లక్ష రూపాయల విరాళం అందించారు. ఈ మేరకు మంగళవారం సదరు ఆర్థిక సాయాన్ని స్థానిక జిన్నారం ఎన్ఎంఆర్ బృందం దర్గా కమిటీ సభ్యుల బృందానికి అందజేశారు. ఈ మేరకు నిర్వాహకులు నీలం మధు ముదిరాజుకు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో జిన్నారం మాజీ ఎంపీటీసీ పుట్టి భాస్కర్,బాలు, నీలం సత్యనారాయణ,ఎండి సాజిత్, ఎండి సిద్ధిక్, దర్గా కమిటీ ప్రతినిధులు అబ్దుల్ హక్ హుస్సేన్, జబ్బర్, పుట్టి సురేష్, ఎండి సలావుద్దీన్, వినోద్, కృష్ణ, ఎండి ముర్తుజా, బిక్షపతి, నీలం రాము, పుట్టి వెంకటేష్, లక్ష్మణ్ తదితర నేతలు ఎన్ఎంఆర్ శ్రేణులు పాల్గొన్నారు.

ఎంపీపీ రవీందర్ గౌడ్ రూ.5వేల సాయం..

గరీబ్ షా వలీ దర్గా వద్ద అంగరంగ వైభవంగా నిర్వహించే దర్గా ఉర్సు ఉత్సవ కార్యక్రమానికి జిన్నారం మండల పరిషత్ అధ్యక్షులు దమ్మగౌండి రవీందర్ గౌడ్ రూ.5000 ఆర్థిక సాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్ ఎండీ షఫీ, పల్నాటి భాస్కర్, విష్ణుమూర్తి, వడ్ల నరేష్, గుర్రాల అనంతగిరి యాదవ్, యనగండ్ల నరేందర్ గౌడ్ పలువురు మైనార్టీ సోదరులు పాల్గొన్నారు.

గాయపడిన విద్యార్థిని పరామర్శించిన సిద్దూ రావణ్



నవతెలంగాణ-జహీరాబాద్

నియోజకవర్గంలోని ఝరాసంగం మండలానికి చెందిన జస్వంత్ అనే విద్యార్థికి పాఠశాలలోని ప్రహరి గోడ మీద పడి కాలు విరగింది. దీంతో సంగారెడ్డిలోని ప్రభుత్వాసుపత్రిలో విద్యార్థికి చికిత్స అందిస్తున్నారు. ఈ విషయం తెల్సుకున్న బీఎస్పీ అసెంబ్లీ ఇన్చార్జి కన్వీనర్ సిద్దు రావణ్ మంగళవారం ఆసుపత్రికి వెళ్లి.. విద్యార్థిని పరామర్శించారు. అనంతరం సిద్దు రావణ్ మాట్లాడుతూ.. ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగానే విద్యార్థి కాలు విరిగిపోయిందన్నారు. గోడలను, ప్రహరీని కనీసం పరిశీలించకుండా, మరమ్మతులు చేయించకపోవడంతో శిథిలావస్థకు చేరిన గోడలు వర్షాలకు తడిసి ఈ ఘటన చోటుచేసుకున్నదన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి పాఠశాలలకు పక్కా భవనాలు నిర్మించాలన్నారు. పాఠశాలలకు కేటాయించిన బడ్జెట్‌ను వెంటనే విడుదల చేసి సకాలంలో అన్ని సౌకర్యాలు సమకూర్చాలన్నారు. ఈ కార్యక్రమంలో బీఎస్పీ, నాయకులు సీనియర్ నాయకులు బాబురావు, అరుణ్ యాదగిరి జైపాల్ నర్సింలు, తదితరులు పాల్గొన్నారు.

మల్లారెడ్డిపేట పాఠశాలలో మధ్యాహ్న భోజనం ప్రారంభం

నవతెలంగాణ-మునిపల్లి

మండలంలోని మల్లారెడ్డిపేట ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు అక్షపాత్ర ఫౌండేషన్ ద్వారా అందించే మధ్యాహ్న భోజనం కార్యక్రమాన్ని మంగళవారం ఆ గ్రామ సర్పంచ్ శివ జ్యోతి ప్రారంభించారు. విద్యార్థుల్లేక ఇదివరకు పాఠశాల మూతపడడంతో.. మధ్యాహ్న భోజన నిర్వాహకులు లేకుండా పోయారు. దీంతో స్థానిక ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ చొరవ తీసుకుని అక్షయపాత్ర ఫౌండేషన్ ద్వారా మధ్యాహ్న భోజనం అందించే ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ శివజ్యోతి విద్యార్థులతో సహ పంక్తి భోజనం చేసి ప్రతిరోజు విద్యార్థులకు మినరల్ వాటర్ అందించే ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారు. ఈ



కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు ప్రవీణ్ కుమార్ గ్రామపంచాయతీ కార్యదర్శి వీరేశం, అంగన్వాడీ కార్యకర్త శివలీల తదితరులు పాల్గొన్నారు.

జోగిపేట బృందావన్ కాలనీలో ఆషాడ బోనాలు



నవతెలంగాణ-జోగిపేట

జోగిపేట మున్సిపల్ పరిధిలోని మూడో వార్డు బృందావన్ కాలనీలో మంగళవారం ఆషాడ మాస బోనాలు ఘనంగా నిర్వహించారు. కాలనీ అధ్యక్షులు అల్లే శ్రీకాంత్ ఆధ్వర్యంలో కాలనీలో బోనాల ఊరేగింపు అంగరంగ వైభంగా నిర్వహించారు. మూడవ వార్డు కౌన్సిలర్ ఉల్వాల మాధవి వెంకటేశం, 12 వ వార్డు కౌన్సిలర్ కోరబోయిన నాగరాజు, కాలనీవాసులు అమ్మవారికి ప్రత్యేక పూజ కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు. మధ్యాహ్నం అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో కాలనీవాసులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



మున్సిపాలిటీలో చైర్మెన్ జన్మదిన వేడుకలు

నవతెలంగాణ-అమీన్‌పూర్

అమీన్ పూర్ మున్సిపల్ పరిధిలో మంగళవారం చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డి జన్మదిన వేడుకలను పార్టీ శ్రేణులు మున్సిపల్ ప్రజలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పలు కాలనీలకు చెందిన నాయకులు, కాలనీ వాసులు చైర్మన్ తుమ్మల పాండు రంగారెడ్డిని ఆయన నివాసంలో కలిసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపి ఘనంగా సన్మానించారు. చైర్మెన్‌ను సన్మానించిన వారిలో పార్టీ నాయకులు కార్యకర్తలు కౌన్సిలర్లు ఉన్నారు. ఈ సందర్భంగా పాండురంగారెడ్డి మాట్లాడుతూ.. రాష్ట్ర నాయకులు స్థానిక ఎమ్మెల్యే మున్సిపల్ ప్రజల ఆశీస్సులతో రానున్న రోజుల్లో మున్సిపాలిటీని మరింత అభివృద్ధిలోకి తీసుకెళ్తానని సంతోషం వ్యక్తం చేశారు. తనకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు.



బడి మానేసిన అమ్మాయిని తిరిగి పాఠశాలలో చేర్పించిన ఎంఈఓ

నవతెలంగాణ-సదాశివపేట

మండలంలోని రేజింతల్‌కు చెందిన ముక్కగల్ల వెన్నెల గతేడాది ఏడో తరగతి చదివి పాఠశాల మానేసింది. ఆ బాలికను మండల విద్యాధికారి మంగళవారం హాస్టల్‌లో చేర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బాలికకు అనారోగ్యం, చదువువిలువ తెలియకపోవడం, పేదరికం వల్ల చదువు మాన్పించి వ్యవసాయ కూలీగా పనిచయిస్తున్నారన్నారు. ఈ విషయం తెలుసుకొని బాలిక ఇంటికి వెళ్లి 2009 విద్యా హక్కు చట్టం, 1986 బాల కార్మికుల చట్టం గురించి తెలిపి, కౌన్సిలింగ్ ఇచ్చి సదాశిపేటలోని కస్తూరిబా పాఠశాలలో 8వ చేర్పించారు. పుస్తకాలు, నోటు పుస్తకాలు, దుస్తులు హాస్టల్ వసతి కల్పించినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో కేజీబీవీ ఎస్.ఓ-లలిత, సిఆర్పి-రాజేశ్వర్, సిఆర్పిలు పాల్గొన్నారు.



ట్రిబుల్ ఐటీలో సీటు సాధించిన విద్యార్థినికి సన్మానం

నవతెలంగాణ-జహీరాబాద్

జహీరాబాద్ మండలంలోని ధనసిరి గ్రామానికి చెందిన గంగోత్రి అనే విద్యార్థిని బాసర ట్రిబుల్ ఐటీలో సీటు సాధించింది. ధనసిరి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదో తరగతి చదివి.. ఇలా ట్రిబుల్ ఐటీలో సీటు సాధించడం పట్ల ఎంఈఓ సోమశేఖర్ అభినందించారు. అలాగే గ్రామ సర్పంచ్ రాజు, ఎస్ఎమ్‌సి చైర్మెన్, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు హర్షం వ్యక్తం చేశారు. పెద్దల సమక్షంలో గంగోత్రిని శాలువాతో సత్కరించి.. ఉపాధ్యాయుల కృషిని అభినందించారు.

నవతెలంగాణ
సిద్దిపేట
బుధవారం 05 జులై 2023



వాటర్ మెన్ ప్రజలకు త్రాగునీరు అందించకపోవడంతో తొలగించాం



నవతెలంగాణ-మద్దూరు

చేర్యాల మండలం కమలాయపల్లి వాటర్ మెన్ జక్కుల ఎల్లయ్య గ్రామంలోని ప్రజలకు త్రాగునీరు సరిగ్గా అందించకుండా ప్రజలను ఇబ్బందుల పాలు చేయడంతో గ్రామ పంచాయతీ తీర్మానం ప్రకారం అతన్ని విధుల నుంచి తొలగించామని సర్పంచ్ ఓరుగంటి అంజయ్య మంగళవారం విలేకరులకు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాటర్‌మెన్ విధుల నిర్వహణపై గ్రామంలో గ్రామసభ ఏర్పాటు చేసి అతనిపై చర్యలు తీసుకోవాలని, ఎంపీడీవో శ్రీనివాస్, ఎంపీఓ కాజా మొయినుద్దీన్‌లకు ఫిర్యాదు చేసినట్లు ఆయన తెలిపారు, గ్రామంలో 2 బోర్లు ఫుల్ సక్సెస్ ఉన్నా వాటర్‌మెన్ జక్కుల ఎల్లయ్య ప్రజలకు త్రాగనీరు సరిగా అందించకుండా తమను ప్రజలను ఇబ్బందుల పాలు చేశాడన్నారు. అనేకసార్లు అతన్ని హెచ్చరించినా అతని ప్రవర్తనలో ఎలాంటి మార్పు రాకపోవడంతో గ్రామపంచాయతీ తీర్మానం చేసి అతన్ని విధుల నుంచి తొలగించినట్లు ఆయన తెలిపారు. ఆయన వెంట ఉప సర్పంచ్ శ్రీనివాస్ అన్నారు.

మూఢనమ్మకాలు విడనాడాలి



నవతెలంగాణ-నంగునూరు

మంత్రాలు, చేతబడి తదితర మూఢనమ్మకాలు విడనాడాలని రాజగోపాల్ పేట ఎస్ఐ ఎల్.రాజు గౌడ్ సూచించారు. సోమవారం రాత్రి నంగునూరు మండలం జేపీ తండా గ్రామంలో సిద్దిపేట పోలీస్ కమిషనరేట్ ఆధ్వర్యంలో కనువిప్పు ప్రోగ్రాం నిర్వహించారు. పోలీస్ కళాబృందం ద్వారా ప్రజలకు ఎల్ఈడీ స్క్రీన్, నాటక రూపంలో సమాజంలో జరుగుతున్న మోసాలపై అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ భిక్షపతి నాయక్ అధ్యక్షత జరిగిన సమావేశంలో ఎస్ఐ మాట్లాడుతూ సైబర్ నేరాలపై, ఓటీపీ ఫ్రాడ్, మొబైల్ ఫోన్ పోతే సీఈఐఆర్ యాప్ లపై వివరించారు. ఈ కార్యక్రమంలో ఏఎస్ఐ శ్రీనివాస్, కళాబృందం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

మృతుని కుటుంబానికి నాగపురి రూ. 10 వేల ఆర్థిక సహాయం



నవతెలంగాణ-మద్దూరు

దూల్మిట్ట మండలంలోని లింగాపూర్ గ్రామానికి చెందిన మద్దెల కనకయ్య అనారోగ్యంతో మృతి చెందడంతో. బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు నాగపురి కిరణ్ కుమార్ బాధిత గ్రామానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఉండడానికి ఇల్లు కూడా లేని కుటుంబ దీనస్థితిని చూసి రూ.10 వేల ఆర్థిక సహాయాన్ని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ ముక్క కనకయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు సరికొండ రాంరెడ్డి, గ్రామ శాఖ ఉపాధ్యక్షులు ఎర్ర రాజు, యూత్ వైస్ ప్రెసిడెంట్ తాటికొండ శేఖర్ రెడ్డి, మాజీ సర్పంచ్ గద్దల చంద్రయ్య, యూత్ లీడర్ తుశాలపురం రవి, నాగిడి రాంరెడ్డి, గునుకుల మల్లారెడ్డి, సామాజిక కార్యకర్త గద్దల మహేందర్, కొరల లింగం, ముక్కు రాజు, తాడేం మల్లేశం, ఉదయ్, సాయి వేణు, రాజు, అజయ్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

రామాలయం కమిటీ చైర్మన్‌గా ఏలూరి కమలాకర్



నవతెలంగాణ-దుబ్బాక రూరల్

పోతరెడ్డి పేట రామాలయం కమిటీ చైర్మన్‌గా ఏలూరి కమలాకర్ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మంగళవారం ఉమ్మడి దుబ్బాక మండల కేంద్రంలోని (అక్బర్ పేట భూంపల్లి) పోతరెడ్డి పేట గ్రామంలో రామాలయం కమిటీ సభ్యులు సమావేశం నిర్వహించారు. అనంతరం నూతనంగా రామాలయ కమిటీ చైర్మన్‌గా ఏలూరి కమలాకర్‌ని ఎన్నుకున్నట్లు కమిటీ సభ్యులు తెలిపారు. తదనంతరం కమలాకర్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఏకగ్రీవంగా ఎన్నుకోవడం తనకు చాలా సంతోషంగా ఉందన్నారు. తన ఎన్నికపట్ల కృషి చేసిన కమిటీ సభ్యులకు వారు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ బండి మురళి గౌడ్, కమిటీ సభ్యులు జీవన్ రెడ్డి, ఎర్రోళ్ల రాజు, మధుగానీ శ్రీకాంత్, యాదగిరి, చింత జగన్ తదితరులు ఉన్నారు.

23వ వార్డులో ఆరోగ్య పరీక్షలు



నవ తెలంగాణ-సిద్ది పేట

మంత్రి హరీశ్ రావు ఆదేశాలమేరకు, మున్సిపల్ చైర్ పర్సన్ మంజుల రాజనర్సు సూచనతో 23వ వార్డులో వార్డు ప్రజలకి ఉచిత బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించినట్లు వార్డు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్ తెలిపారు. వైద్య పరీక్షలతో పాటు, అవసరమైన వారికి మందులు కూడా ఇవ్వడం జరిగిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎన్ఎం వాణి, వార్డు మహిళా అధ్యక్షురాలు సత్యవ్వ, పద్మ ,భాగ్య, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం, దోమలు నివారిద్దాం



నవ తెలంగాణ-దుబ్బాక

పరిసరాలు పరిశుభ్రంగా ఉంచుదాం దోమలు నివారిద్దామని కౌన్సిలర్ ఆస యాదగిరి అన్నారు. సోమవారం సాయంత్రం దుబ్బాక పురపాలిక కేంద్రంలోని 14వ వార్డులో దోమల నివారణ చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. వార్డు ప్రజలు తమ ఇళ్లలో వాడుకలో లేని వస్తువులు, పాత డబ్బాలు, టైర్లను మునిసిపాలిటీకి చెందిన చెత్త వాహనానికి అందించాలన్నారు. సీజనల్ వ్యాధులు ప్రబలకుండా తమ ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు ఉండకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఇంచార్జ్ శానిటరీ ఇన్ స్పెక్టర్ దిలీప్, జవాన్ అనిల్, ఎల్లారం చందు, పలువురు ఉన్నారు.

ప్రజా గాయకుడు సాయిచందుకు నివాళి



నవతెలంగాణ రాయపోల్

రాయపోల్ మండల కేంద్రంలో అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో సోమవారం రాత్రి మలి దశ ఉద్యమ కళాకారుడు తెలంగాణ గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయి చందుకు నివాళులర్పిస్తూ కొవ్వొత్తులతో ర్యాలీ నిర్వహించారు. దళిత సంఘాల నాయకులు తుడుం ప్రశాంత్ మాట్లాడుతూ పాలమూరు జిల్లాలో మారుమూల గ్రామీణ ప్రాంతంలో జన్మించి వామపక్ష విద్యార్థి ఉద్యమాలు మొదలుకొని తెలంగాణ మలిదశ ఉద్యమంలో తన మాట పాటలతో ప్రజలను చైతన్యం చేసి ఉద్యమాన్ని ఉధృతం చేయడంలో కీలకపాత్ర పోషించారు. ఆయన మృతి పట్ల రాష్ట్ర ప్రజలందరూ తీవ్ర విషాదంలో మునిగిపోయారని తెలిపారు. కార్యక్రమంలో ప్రశాంత్, స్వామి, నరసింహులు, మధు, శ్రీకాంత్, వినోద్, జిల్లా రాజు, మురళి, ప్రవీణ్, షాదుల్, విష్ణు, స్వామి, నాగరాజ్ వివిధ సంఘాల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మెకానిక్స్ డే



నవ తెలంగాణ - మర్కుక్

టూవీలర్ మెకానిక్ అసోసియేషన్ మర్కుక్ మండల తరపున ప్రపంచ మెకానిక్ డే ను సోమవారం రాత్రి ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వారు కేక్ కట్ చేసుకుని సంబరాలు చేసుకున్నారు. కార్యక్రమంలో అధ్యక్షులు చేబర్తి రాజు,ఉపాధ్యక్షులు కొండ బాలకృష్ణ,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి నరేష్,సహాయ కార్యదర్శి ఆనంద్ యాదవ్, కార్యవర్గ సభ్యులు లక్ష్మణ్ చారి, సురేష్, సాజిద్, రమేష్, నరేష్, బాబు, భాస్కర్, ఆనంద్, వినోద్, సిద్దార్థ, గోపి,నవీన్ తదితరులున్నారు.

త్రిబుల్ ఐటీకీ ఎంపికైన విద్యార్థులకు సన్మానం

అంక్షాపూర్ నుంచి ఆరుగురు విద్యార్థులు



నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు మండలం అంక్షాపూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుంచి ఆరుగురు విద్యార్థులు స్వర్ణలత, శృతి, నవ్యశ్రీ, వర్షిత, సౌమ్య, నందకిషోర్‌లు బాసరలోని ప్రతిష్టాత్మకమైన త్రిబుల్ ఐటీకి ఎంపికైనట్లు ప్రధానోపాధ్యాయులు యం.డి అహ్మద్ తెలిపారు. మంగళవారం ఆయన మాట్లాడుతూ గత విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులు ప్రణాళికాబద్ధంగా బోధిస్తూ పోటీ పరీక్షలకు సన్నద్ధం చేస్తూ విద్యార్థులను ఉన్నత ఫలితాలు సాధించేలా కృషి చేశామన్నారు. ఈ ఫలితాలలో మంత్రి తన్నీరు హరీష్ రావు ప్రోత్సాహం, సమీక్షా సమావేశాలు నిర్వహించారన్నారు. ప్రధానోపాధ్యాయులను, ఉపాధ్యాయులను, విద్యార్థులను ఉత్తేజపరుస్తూ మనోధైర్యాన్ని కలిగించడం ఈ విజయానికి దోహద పడిందన్నారు. బాసర త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను ప్రధానోపాధ్యాయులు యం.డి.అహ్మద్, ఉపాధ్యాయులు బి.కవిత, వంగ వెంకటరాంరెడ్డి, జె. శ్రీనివాస్, బి.నరేష్, యస్. మంగ తదితరులు అభినందించారు.

నసవతెలంగాణ- సిద్ధిపేటరూరల్

మండల పరిధిలోని బుస్సాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీకి బైతి శ్రవణ్, బట్టు వెంకటేష్ ఎంపికైనట్లు పాఠశాల ప్రధానోపాధ్యాయులు నాగర్జున రెడ్డి తెలిపారు. అనంతరం విద్యార్థులకు పాఠశాలలో సన్మానం చేశారు. బాసర త్రిబుల్ ఐటీకి ఎంపికైన విద్యార్థులకు సర్పంచ్ సదాశివరెడ్డి, గ్రామ ప్రజలు అభినందనలు తెలిపారు. ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి, రాజిరెడ్డి, భవాని, శ్రీదేవి, నగేష్, శారద, రాజా గౌడ్‌లు విద్యార్థులను అభినందించారు.

నవతెలంగాణ-నంగునూరు

నంగునూరు ఉన్నత పాఠశాల నుంచి త్రిబుల్ ఐటికి ఎంపికైన 13 మంది విద్యార్థులను అభినందించి సన్మానించారు. మంగళవారం భూలక్ష్మి మోరియల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో మండల విద్యాధికారి తగిరెడ్డి దేశిరెడ్డి ఈ కార్యక్రమానికి హాజరైనారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి మాట్లాడుతూ ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులను ప్రోత్సహించినట్లయితే మరింత ఉత్సాహంతో రాణిస్తారన్నారు. విద్యార్థుల అభివృద్ధికి తన వంతు తోడ్పాటునందిస్తున్న భూలక్ష్మి మెమోరియల్ ట్రస్ట్ వ్యవస్థాపకులు శనిగరం కనకయ్యను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రధానోపాధ్యాయులు, దుబ్బుడు రవీంద్ర రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.





నవతెలంగాణ-తొగుట

బాసర త్రిబుల్ ఐటికి పదిమంది విద్యార్థులు ఎంపిక కావడం గర్వకారణమని విద్యా కమిటీ చైర్మన్ అల్లిమాలి బుచ్చిరాజు, ముఖ్యఅతిథి కుంభాల శ్రీనివాస్‌లు అన్నారు. మంగళవారం మండలంలోని ఘణపురం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి పూర్తి చేసుకున్న పదిమంది విద్యార్థినీ, విద్యార్థులు బాసర త్రిబుల్ ఐటీలో సీట్లు సాధించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు పాఠశాల ఆవరణలో ఘనంగా సన్మానించి అభినందించారు. ఈ సన్మాన కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు వంగ వెంకటేశ్వర్ రెడ్డి, ఉపాధ్యాయులు కొంక శేఖర్, సుజాత, బొజ్జ రాజు, విష్ణు లింగం, యాదగిరి, విద్యార్థినీ, విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

మండలానికి 35 బాసర త్రిబుల్ ఐటి సీట్లు





మండలానికి చెందిన 35 మంది విద్యార్థిని, విద్యార్థులు 35 సీట్లు సాధించడం గర్వకారణమని ఎంఈఓ యాదవ రెడ్డి హర్షం వ్యక్తం చేశారు. మంగళవారం విలేకరులతో మాట్లాడుతూ మండల కేంద్రం తొగుట 11, వెంకట్రావు పేట 3, ఎల్లారెడ్డిపేట పేట 5, గణపూర్ 10, గుడికందుల 4, కాన్గల్ నుంచి ఇద్దరు విద్యార్థులు త్రిబుల్ ఐటి సీట్లు సాధించడం సంతోషకరమన్నారు. ఇదేవిదంగా ఈ విద్యా సంవత్సరం మరిన్ని ఎక్కువ సీట్లు సాదించేందుకు ఉపాధ్యాయులు కృషి చేయాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సహకారంతో అధికంగా త్రిబుల్ ఐటి సీట్లు వచ్చేందుకు కృషి చేయాలని కోరారు.

నవతెలంగాణ-మద్దూరు

మండలంలోని మర్మముల గ్రామానికి చెందిన సుంకోజు శ్రీలక్ష్మి బాసర త్రిబుల్ ఐటీలో సీటు సాధించారు. మద్దూరు మండల వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరుశరాములు గౌడ్‌ల ఆధ్వర్యంలో శ్రీ లక్ష్మిని ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతంలో పుట్టిన శ్రీలక్ష్మి త్రిబుల్ ఐటీ బాసర సీటు సాధించడం అభినందనీయమన్నారు. అనంతరం విద్యార్థి శ్రీలక్ష్మి ఖర్చులకు వైస్ ఎంపీపీ మలిపెద్ది సుమ మల్లేశం, సర్పంచ్ సుందరగిరి స్రవంతి పరశురాములు గౌడ్, బీఆర్ఎస్ మండల ఉపాధ్యక్షుడు మంద సుమన్, ఉప సర్పంచ్ నిమ్మల కర్ణాకర్‌లు కలిసి రూ.10 వేల ఆర్థిక సాయం అందించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థిని తల్లిదండ్రులు పాల్గొన్నారు.

రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో బీఆర్ఎస్ వైఖరి తెలపాలి




నవతెలంగాణ-చేర్యాల

చేర్యాల రెవెన్యూ డివిజన్ ఏర్పాటు విషయంలో అధికార బీఆర్ఎస్ పార్టీ నేతల వైఖరి ఏమిటో ప్రజలకు తెలపాలని జేఏసీ జనగామ నియోజకవర్గ నాయకుడు అందె అశోక్ అన్నారు. చేర్యాల మండలంలోని రాంపూర్ గ్రామంలో మంగళవారం మాజీ సర్పంచ్ రంగు శివశంకర్ గౌడ్ అధ్యక్షతన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో అందె అశోక్, చేర్యాల మండల కన్వీనర్ బొమ్మగాని అంజయ్య గౌడ్ మాట్లాడుతూ చేర్యాల ప్రాంతం ముక్కలు చెక్కలుగా విడిపోయి ఈ ప్రాంత ప్రజలు అనేక ఇబ్బందులు పడుతుంటే అధికార బీఆర్ఎస్ పార్టీ నాయకులు రెవెన్యూ డివిజన్ విషయంలో నోరు మెదపకపోవడం ఏంటని ప్రశ్నించారు. గత కొన్ని సంవత్సరాలుగా జేఏసీ ఆధ్వర్యంలో అనేక ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి గ్రామ సర్పంచులతో తీర్మానాలు చేయించి ప్రభుత్వానికి పంపినప్పటికీ తీర్మానాలు ఎక్కడ వేశారో అర్థం కాని పరిస్థితి నెలకొందన్నారు. ఇంత ఉద్యమం జరుగుతుంటే ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి కనీసం రెవెన్యూ డివిజన్ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావించకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. ఎమ్మెల్యే ప్రాంతీయేతరుడు కాబట్టే చేర్యాల ప్రాంతంపై వివక్ష చూపుతున్నారని మండిపడ్డారు. చేర్యాలను రెవెన్యూ డివిజన్ కేంద్రంగా సాధన కోసం రాజకీయాలకు అతీతంగా అన్ని వర్గాల ప్రజలు ఏకమై జేఏసీగా గ్రామ కమిటీలు నిర్మించుకొని రెవెన్యూ డివిజన్ సాధనకు ఉద్యమించాలని కోరారు.

జేఏసీ రాంపూర్ గ్రామ కమిటీ ఎన్నిక

గ్రామ కన్వీనర్‌గా రంగు రాజమౌళి, కో కన్వీనర్లుగా నిమ్మ లక్ష్మారెడ్డి, బండారి సిద్ధయ్య, బండారి నర్సయ్య, కార్యదర్శిగా మలిపెద్ది రవీందర్, సహాయ కార్యదర్శిగా నిమ్మ మహేందర్ రెడ్డి, బండారి మల్లయ్య, రంగు సుభాష్, ప్రతినిధులుగా శెట్టె మల్లయ్య, మంతెన హనుమారెడ్డి, రంగు రాజు, ఆర్. అంజయ్యతోపాటు 15మందితో కమిటీని ఎన్నుకున్నారు.

పార్టీ పటిష్టతే లక్ష్యంగా పనిచేయాలి



నవతెలంగాణ కొండపాక

క్షేత్రస్థాయిలో పార్టీ పటిష్టత లక్ష్యంగా కార్యకర్తలు పని చేయాలని బిజెపి గజ్వేల్ నియోజకవర్గ కన్వీనర్ సాయిబాబా అన్నారు. మండలంలోని దుద్దెడ ఎల్లమ్మ దేవాలయ ఆవరణలో మంగళవారం మండల బిజెపి కార్యకర్తల సమావేశం మండల అధ్యక్షుడు మన్నెం శశిధర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ కోసం నాయకులు, కార్యకర్తలు కష్టపడి పనిచేయాలని పిలుపునిచ్చారు. స్వల్పకాలిక విస్తారక్ గా వచ్చిన దేవరాజు పార్టీ సంస్థాగత విషయాలను వివరించారు. అనంతరం మండలాధ్యక్షుడు మన్నెం శశిధర్ రెడ్డి మండల కమిటీని ప్రకటించారు. ఉమ్మడి కొండపాక మండల ఉపాధ్యక్షులుగా రెడ్డమైన లింగం ,కార్యదర్శిగా నల్ల మల్లేశం, లీగల్ సెల్ కన్వీనర్ గా గడీల చంద్రారెడ్డి, మండల కార్యవర్గ సభ్యులుగా బొద్దుల శ్రీకాంత్, శ్రీనివాస్, కోరే సంతోష్, సదానందం, అర్రోల్ల బాబు, కనకారావు, నాగరాజు, సంతోష్‌రెడ్డి, మహేందర్ రెడ్డి నియమించినట్టు తెలిపారు. అనంతరం ఎల్లమ్మ గుడి ఆవరణలో స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహించి అక్కడ ఉన్న చెత్తాచెదారాలను ఏరి వేశారు.

మిషన్ భగీరథ ప్లాంట్ సందర్శించిన శిక్షణ ఐఏఎస్‌ల బృందం



నవ తెలంగాణ- గజ్వేల్

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వానికి కేటాయించిన 2022 బ్యాచ్ ఐఏఎస్ ల బృందం మర్రి చెన్నారెడ్డి మానవ వనరుల అభివృద్ధి సంస్థ హైదరాబాద్ శిక్షణలో భాగంగా మిషన్ భగీరథ ప్లాంట్‌ను సందర్శించారు. ఆ సంస్థ డైరెక్టర్ జనరల్ శ్రీ భెనహర్ మహేష్ దత్తు ఎక్కా ఐఏఎస్ ఆదేశాల మెరకు కోర్స్ డైరెక్టర్ ఏఎస్ రామచంద్ర సూచనలలో నోడల్ అధికారి డా శ్రీనివాస్ పెద్దబోయిన ఆధ్వర్యంలో మిషన్ భగీరథ ప్లాంట్ ను సందర్శించినారు. మిషన్ భగీరథ పర్యవేక్షక ఇంజనీర్ శ్రీనివాస చారి, కార్య నిర్వాహక ఇంజనీర్ టి.రాజయ్య ఐఏఎస్ అధికారులకు మిషన్ భగీరథ ప్లాంట్ ఉద్దేశం, రూపకల్పన, వాటి పనితీరు, నీటి సరఫరా, నీటి స్వచ్ఛత అమలు చేయు విధానం గురించి వివరించారు. కార్యక్రమంలో మిషన్ భగీరథ అధికారులు వెంకటేశ్, సుమలత, నాగార్జున తదితరులు పాల్గొన్నారు.

జిల్లా స్థాయిలో రాణించిన పాములపర్తి విద్యార్థులు



నవతెలంగాణ-మర్కుక్

రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో సిద్దిపేట జిల్లాలోని విద్యార్థిని, విద్యార్థులకు జిల్లా స్థాయిలో ఆర్థిక అక్షరాస్యతపై మంగళవారం క్విజ్ పోటీలను నిర్వహించారు. సిద్ది పేట జిల్లాలోని వివిధ మండల స్థాయిలో జరిగిన పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులు పాల్గొన్నారు. మర్కుక్ మండలంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పాములపర్తి నుండి నాగచైతన్య రెడ్డి, పాల్గొని జిల్లా స్థాయిలోనే ప్రథమ బహుమతితో పాటు నగదు రూ.10 వేల బినగదు అందుకోవడం జరిగింది అలాగే సిద్ధిపేట జిల్లా నుంచి రాష్ట్రస్థాయిలోకి ఎంపికైన విద్యార్థులకు ఈనెల 10వ తేదీన రాష్ట్రస్థాయిలో క్విజ్ పోటీల్లో పాల్గొంటారు .మర్కుక్ మండల పేరును పాములపర్తి పాఠశాల పేరుని జిల్లా స్థాయిలో వినిపించినందుకు పాఠశాల ప్రధానోపాధ్యాయులు సుగుణాకర్,ఉపాధ్యాయులు తిరుపతిరెడ్డి ,పద్మా ఉపాధ్యాయుని ఉపాద్యాయులు అభినందించారు. పిఆర్టీయు మార్కుక్ మండల శాఖ తరపున జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు శుభాకాంక్షలు తెలియజేస్తూ,విద్యార్థి ని నాగచైతణ్య రెడ్డి ని అభినందించారు.

మత్స్య శాఖ పెడరేషన్ కమీషనర్‌ను కలసిన ముదిరాజ్ నాయకులు



నవతెలంగాణ-మర్కుక్

మండలంలోని చేబర్తి గ్రామ ముదిరాజులు తెలంగాణ రాష్ట్ర మత్స్య శాఖ పెడరేషన్ కమీషనర్ పిట్ల రవీందర్ ను మంగళవారం మర్యాద పూర్వకంగా నాచారం ఆలయ చైర్మన్ మాజీ చైర్మన్ కోట్యాల యాదగిరి ఆధ్వర్యంలో కలిసారు. అనంతరం చేబర్తి ముదిరాజులకు సభ్యత్వాలు పెంచి,నూతన సొసైటీ ఏర్పాటు చేయాలని ఆయనను కోరారు. ఆయన సానుకూలంగా స్పందించారని తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముదిరాజులకు మత్స్య శాఖలో సమస్య ఉన్న తమ దృష్టికి, తీసుకోస్తే పరిష్కారం చేసేవిధంగా కృషి చేస్తానన్నారు. ముదిరాజ్ సంక్షేమమే ధ్యేయమని, అందరూ కలసి ఉంటే ఉన్నత పదవులు పొందవచ్చన్నారు. ఈ కార్యక్రమంలో చేబర్తి ఉపసర్పంచ్ గుర్రాల స్వామి, ముదిరాజ్ సంఘం గ్రామాధ్యక్షులు గుర్రాల సురేష్, నాయకులు తోట సాయిలు,కొంతం శ్రీనివాస్, తదితరులున్నారు.

బేగంపేటలో ఉచిత వైద్య శిబిరం



నవతెలంగాణ-రాయపోల్

మెడిసిటీ మల్టీ స్పెషాలిటీ హాస్పిటల్ మేడ్చల్ వారి ఆధ్వర్యంలో రాయపోల్ మండలం బేగంపేట గ్రామంలో ఉచిత మెగా వైద్య శిబిరాన్ని సర్పంచ్ మద్ద ప్రవీణ్ సహకారంతో నిర్వహించడం జరిగింది. ఈ వైద్య శిబిరం సర్పంచ్ ప్రవీణ్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గ్రామీణ ప్రాంతాల్లో నిరుపేద ప్రజలకు ఉచిత వైద్య శిబిరం ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు పట్టణాలకు వెళ్లి అధిక మొత్తంలో డబ్బులు ఖర్చు చేసి వైద్యం చేయించుకొనే స్తోమత లేని వారికి ఉచితంగా అన్ని రకాల పరీక్షలు నిర్వహించే మందులు పంపిణీ చేయడమే కాకుండా శస్త్ర చికిత్సలు కూడా అందించడం జరుగుతుందన్నారు. ఈ శిబిరంలో వైద్య పరీక్షలు చేయించుకున్న వారికి అవసరమైన మందులను ఉచితంగా అందజేస్తున్నారు. వివిధ విభాగాల్లో నిష్ణాతులైన డాక్టర్లు ఉచిత సేవలో భాగంగా శిబిరంలో పాల్గొని వైద్య సేవలు అందజేస్తున్నారు. గ్రామంలో వైద్య పరీక్షలు నిర్వహించిన వారికి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ శిబిరంలో మొత్తం 160 మందికి వైద్య పరీక్షలు నిర్వహించగా 30 మందికి వివిధ రకాల శస్త్ర చికిత్సల అవసరమని ఆసుపత్రికి తీసుకెళ్లి నిర్వహిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు షీభ, పూజ, నందిత, లికిత్,ఆశ వర్కర్లు, వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

అనుమానస్పదంగా మహిళ మృతి



నవతెలంగాణ-రాయపోల్

అనుమానస్పదంగా మహిళ మృతి చెందిన సంఘటన రాయపోల్ మండలం ముంగిస్ పల్లి ఎస్సీ కాలనీలో చోటు చేసుకుంది. రాయపోల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలు ఇలా ఉన్నాయి. మండల పరిధిలోని ముంగిస్ పల్లి గ్రామం ఎస్సీ కాలనీకి చెందిన మద్దూరి అనూష (25) కు 2016 సంవత్సరంలో విజయ్ కుమార్ తో వివాహం అయింది. వీరికి ఒక కూతురు, ఒక కుమారుడు ఇద్దరు సంతానం ఉన్నారు. వ్యవసాయం కూలీ చేసుకుంటూ జీవనం సాగిస్తుంటారు. అనూష అనుమానాస్పదంగా ఇంట్లో ఉరివేసుకొని మృతి చెందినట్లు కనిపించడంతో వారి తల్లిదండ్రులు విషయం తెలుసుకుని గ్రామానికి వచ్చి చూడగా అనూష మృతి చెందింది. కూతురు కుటుంబంలో కుటుంబ కలహాల వల్ల అనూషను భర్త విజయ్ కుమార్, ఆయన తమ్ముడు రజినీకాంత్, అత్తమామలు కలిసి ఉరివేసి హత్య చేశారని ఆరోపిస్తు రాయపోల్ పోలీస్ స్టేషన్‌లో మృతురాలి తల్లి వడియారం సత్తమ్మ ఫిర్యాదు చేశారు. మృతదేహాన్ని పోస్టుమార్టం గజ్వేల్ ప్రభుత్వ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మృతురాలి తల్లి ఫిర్యాదుతో కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై షేక్ మహబూబ్ తెలిపారు.